ANDHRA BHOOMI ... Grams: "BHOOMI"
SECUNDERABAD. ANDHRA PRADESH Phone: Editorial—72127 Office—Three Lines—72126 ... Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

112491

నంపుటి 12 : సంచిక 19 * సికిందరాబాద్ 21—10—1971 గురువారం * పేజీలు : 13 పైసలు

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు
1971 ఏప్రిల్ 1 నుండి

బ్యాజువల్	249 సెంటీ మీటరు సెంటీ	రు 4-00
కంటూరు	250 సెంటీ 12 వెలకు	3-00
కంపెనీ టెండరు కోరు నోటీసుల		.. 6-00
కంపెనీ అర్థవార్షిక నివేదికలు	సెం. మీ	రు 4-00
స్పెషల్స్:	బ్యాజువల్	రు 30/-
	కంటూరు (26 పైసల్స్-12 వెలకు)	రు 25/-

(సర్టిఫికేట్ 10% అదనం)
వివరాలకు అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

ఆంధ్రభూమి చందారేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	4-10	4-75	5-35
మూడు నెలలకు	12-25	14-00	16-00
అర్ధ సంవత్సరానికి	24-00	27-50	31-50
సంవత్సరానికి	47-00	54-00	62-00

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆంధ్ర)

కాందిశీకుల సమస్య కొనసాగడంవల్ల పరిస్థితి విషమించే ప్రమాదం

భారతప్రధాని ఇందిర, యుగస్లావ్ అధ్యక్షుడు టిటో హెచ్చరిక

ప్రెసిడెంట్ టిటోకు ఢిల్లీలో వీడ్కోలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (పి.టి.ఐ)

ప్రెసిడెంట్ టిటో నాలుగురోజులపాటు ఢిల్లీ సందర్శించిన అనంతరం సతీసమేతంగా నేడు స్వదేశానికి బయలుదేరివెళ్ళారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఇతర మంత్రులు ఢిల్లీలోని యుగోస్లావియా దేశస్థులు టిటో దంపతులకు విమానాశ్రయంలో వీడ్కోలు ఇచ్చారు.

ప్రెసిడెంట్ టిటో సైనికదళం సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు వందన పూర్వకంగా 21 బారులు తుపాకులు పేల్చారు.

ప్రెసిడెంట్ టిటో ఇక్కడ ఉన్న నాలుగురోజులలోనూ ఇండో - పాకిస్తాన్ సరిహద్దులలో పరిస్థితిని గురించి, బంగ్లాదేశ్ సమస్యను గురించి ప్రధాని ఇందిరాగాంధీతో సమగ్రంగా చర్చలు జరిపారు.

బంగ్లాదేశ్ ప్రజాప్రతినిధులకు సమ్మతమయ్యే పరిష్కారం కనుగొనాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (పి. టి. ఐ., యు. ఎన్. ఐ)

బంగ్లాదేశ్ కాందిశీకుల సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పరిస్థితి తీవ్రంగా విషమించగలదని భారత యుగోస్లావియా దేశాలు నేడొక సంయుక్త ప్రకటనలో హెచ్చరించాయి.

తూర్పుబెంగాల్‌లో ఇటీవల పరిణామాల ఫలితంగా ఏర్పడిన పరిస్థితి విషమమైనదని కాందిశీకుల సమస్య ఇదేవిధంగా కొనసాగడం సుస్థిరతకు, ఉద్రిక్తతకు కారణమవుతున్నదని ఉభయదేశాలు పేర్కొన్నాయి.

ప్రెసిడెంట్ టిటో మనదేశం సందర్శించి, ప్రధాన మంత్రి ఇందిరాగాంధీతో జరిపిన చర్చలపై ఈ సంయుక్త ప్రకటన వెలువడింది.

ప్రెసిడెంట్ టిటో నతీసమేతంగా నేడు స్వదేశానికి బయలుదేరి వెళ్ళారు.

ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు ఆమోదయోగ్యంగా సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని కనుగొనాలని ఉభయదేశాలు కోరాయి.

కాందిశీకుల సమస్య

రోజు వేల సంఖ్యలో పెరిగిపోతూ ఇప్పుడు అనేక లక్షలకు చేరుకున్న కాందిశీకుల సమస్య భారత దేశంలో తీవ్రమైన సాంఘిక రాజకీయ ఉద్రిక్తతలకు కారణమవుతున్నదనీ, ఈ విషయంలో భారత దేశంతో పాటు యుగోస్లావియా కూడా ఆందోళన చెందుతున్నదనీ పేర్కొన్నారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సమ్మతమైన పద్ధతిలో రాజకీయ పరిష్కారమే ఈ సమస్యను పరిష్కరించడానికి ఏకైకమార్గం. జాతిమత వివక్షత లేకుండా యావన్మంది కాందిశీకులు తిరిగి గౌరవప్రదంగా, క్షేమంగా స్వదేశానికి తిరిగి వెళ్ళడానికి రాజకీయ పరిష్కారం వల్ల మాత్రమే అవకాశం కలుగుతుంది. తూర్పుబెంగాల్ ప్రజల న్యాయసమ్మతమైన ప్రయోజనాలను, హక్కులను వాంఛితాన్ని త్రోసి రాజకీయ ప్రయత్నాలు పరిస్థితిని విషమం చేస్తాయని ఉభయదేశాలు భావిస్తున్నాయి, అని సంయుక్తప్రకటనలో స్పష్టం చేశారు.

ముజిబ్ విడుదలకై విజ్ఞప్తి

ప్రస్తుతం డిటెన్షన్‌లో ఉన్న తూర్పు బెంగాల్ అవామీలీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహమాన్‌ను వెంటనే విడుదల చేయాలని ఉభయ దేశాలు విజ్ఞప్తి చేసాయి. ఆయన ఇప్పుడున్న పరిస్థితిపట్ల ఆందోళన ప్రకటించారు. ప్రముఖ పజా నాయకుడైన ముజిబుర్ రహమాన్ కట్టి ప్రస్తుతమైనదిని ప్రదర్శిస్తే రాగల దుష్ఫలితాలను గురించి ఉభయదేశాలు హెచ్చరించాయి. షేక్ ముజిబుర్ రహమాన్‌పట్ల మానవతాదృష్టితో వ్యవహరించడంవల్ల శాంతియుత రాజకీయ పరిష్కారానికి దోహదం కలుగుతుందని ప్రెసిడెంట్ టిటో దృఢవిశ్వాసాన్ని వ్యక్తపరిచారు. గత ఆగస్టు 14వ తేదీన ప్రెసిడెంట్ యాహ్యాఖాన్‌కు వేసిన విజ్ఞాపనలో పేర్కొన్నట్టు ముజిబ్‌ను విడుదలచేయడం వల్ల భారత ఉపఖండంలో శాంతివీర్పడుతుందనికూడా ప్రెసిడెంట్ టిటో అభిప్రాయం వ్యక్తపరిచారు.

బంగ్లాసమస్యశాంతియుత పరిష్కారానికి గాను మొదట షేక్‌ముజీబుర్ రహమాన్‌ను బేషరతుగా విడుదల చేయాలని ప్రధాని ఇందిరాగాంధీ ఉద్ఘాటించారు.

పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తపరిస్థితిపట్ల, ఈ సమస్య పరిష్కారానికి ఎట్టి ప్రయత్నాలు జరగకపోవడంపట్ల భారత యుగోస్లావియా దేశాలు ఆందోళన ప్రకటించాయి

ఆర్థిక క్లిష్టత

అంతర్జాతీయ ఆర్థికరంగంలో ఇటీవల ఏర్పడిన క్లిష్టపరిస్థితిని గురించి ఉభయ దేశాలు చర్చించాయి. సంపన్న పద్ధతిగల దేశాలమధ్య అంతరాలను తొలగించడానికి పర్యవసాన దేశాల ప్రయోజనాలకు సన్నద్ధమైన విపక్షణా పూర్వక చర్యలను తీసుకోవాలని సంయుక్త ప్రకటనలో సూచించారు.

అమెరికా నుండి 30వేల బేళ్ళపత్తి కొనుగోలుకు ఏర్పాటు

వాషింగ్టన్, అక్టోబర్ 20 (రాయిటర్)

పి.ఎల్. 480 కొత్త ఒప్పందం కుదిరేలోగా 30వేల బేళ్ళ పత్తిని కొనుగోలు చేయడానికై అమెరికా భారతదేశానికి అనుమతినిచ్చినది.

సరిహద్దు పరిస్థితిపై పంజాబ్ ప్రభుత్వ ఉన్నతస్థాయి చర్చలు

చండీగఢ్, అక్టోబర్ 20 (యు.ఎన్.ఐ)

పంజాబు సరిహద్దులవెంట పాక్ సేనల భారీ ఎత్తు సమీకరణవల్ల ఉత్పన్నమైన ప్రమాద పరిస్థితిని గురించి పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉన్నతస్థాయి సమావేశం జరిపి చర్చించినది.

సమావేశానికి గవర్నర్ శ్రీ డి. సి. పావతే అధ్యక్షత వహించారు. గవర్నర్ సంహదారు శ్రీ ఐ.డి.ఎస్. సాహి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. తల్వార్ సీనియర్ ప్రభుత్వాధికారులు సమావేశానికి హాజరైనారు. రాష్ట్రసంతర్భా పౌరరక్షణ దళాల కార్యకలాపాలను తీవ్రతరం చేసే విషయం చర్చకు వచ్చింది. ముఖ్యంగా సరిహద్దు జిల్లాలైన ఫిరోజ్‌పూర్, గురుదాస్‌పూర్, అమృతసర్ జిల్లాలలో వీరి కార్యకలాపాలను పటిష్టంచెయ్యాలని తీర్మానించారు.

పౌరరక్షణ చర్యలను మరింత తీవ్రతరం చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు సమావేశానంతరం ప్రభుత్వ ప్రతినిధి పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

రైల్వే మార్గాల రాపాలు, తపాలా, విద్యుచ్ఛక్తి కార్యాలయాలు, కేంద్రాల సంరక్షణ మొదలైనవన్నీ పౌరరక్షణ దళాలకు అప్పగించాలని, పౌరరక్షణ కార్యకలాపాలలో ప్రజా సహకారం విరివిగా పొందాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు ఆయన చెప్పారు.

పరిస్థితుల దృష్ట్యా చర్య తీసుకునే హక్కు

సంయుక్త ప్రకటనను విమర్శిస్తూ అధికార ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (యు.ఎన్.ఐ)

సురక్షితంగాను, గౌరవ ప్రదంగాను శరణార్థులు తమ స్వస్థలాలకు తిరిగివెళ్ళే పరిస్థితులను కల్పించేట్లు పాకిస్తాన్ ప్రభుత్వాన్ని ప్రపంచదేశాలు ఒంగీకరింపచేయడంలో విఫలమైనట్లయితే తగిన చర్యలు తీసుకునే అధికారం భారతదేశానికి ఉంటగలదని కేంద్రప్రభుత్వ ప్రతినిధి నేడిక్కడ ప్రకటించారు.

మన దేశంలో టిటో పర్యటన ముగిసిన తరిమిలా జారీ అయిన భారత యుగోస్లావియా దేశాల సంయుక్త ప్రకటన అంశాలను ఆయన విమర్శించారు. శరణార్థులు తమ స్వస్థలాలకు తిరిగి వెళ్ళాలని భారత దేశం దృఢనిశ్చయంతో ఉన్నదని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

భారతదేశం దృఢనిశ్చయంపై దీని ప్రభావం పిమిటని అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతూ ప్రభుత్వ ప్రతినిధి ఇలా అన్నారు; శరణార్థులు సురక్షితంగా తిరిగి వెళ్ళడానికి పాకిస్తాన్ ప్రభుత్వం అవసరమైన పరిస్థితులను కల్పించాలనేది భారత దేశం దృఢనిశ్చయం. అది ఆమె చేయనప్పుడు ప్రపంచదేశాలు పాకిస్తాన్‌పై ఒత్తిడితెచ్చి అందుకు అంగీకరించవలసిన ప్రపంచ దేశాలుకూడా విఫలమైనప్పుడు మనమే అందుకు మార్గాలను అన్వేషించవలసి ఉంటుంది అలాంటి చర్యలు ఏ రూపం తీసుకుంటాయో చెప్పలేం. యుద్ధాన్ని ప్రేరేపించడంకాని పాల్గొంటడంగానీ మన సంకల్పం కానేకాదు మనజాతీయ ప్రయోజనాల రక్షణకు తగిన చర్యలు తీసుకునే స్వేచ్ఛ మనకు ఉంటుంది.

భారత, పాకిస్తాన్‌దేశాలు తమతమదేశాలను ఉపసంహరించుకోవాలన్న సూచనవల్ల సమస్య పరిష్కారంకాదని భారత దేశం స్పష్టం చేసినదనీ, ప్రధాన సమస్య బాంగ్లాదేశ్ సమస్య పరిష్కారమనీ ఆయన అన్నారు.

సరిహద్దులపై రూపొందిన ఉద్రిక్తవాతావరణం సమస్యను భద్రతామండలికికూడా నివేదించబోమని ఆయన స్పష్టం చేశారు. పరిస్థితిగురించి ఎప్పటికప్పుడు రష్యాలో సంప్రతింపులు సాగుతూనే ఉన్నాయని కూడా ఆయన తెలిపారు.

త్రిపుర, అస్సాం సరిహద్దు పొడవునా పాక్ సైనికుల యుద్ధ సన్నాహాలు

అగర్తల అక్టోబరు 20 (పి. టి. ఐ)

త్రిపుర, అస్సాంలోని కచార్ జిల్లాల సరిహద్దులోని బంగ్లాదేశ్ తూర్పు సరిహద్దున 850కిలో మీటర్ల పొడవునా పాక్ సైనికులు కందకాలు, బంకర్లు ప్రత్యేకం కార్యక్రమాన్ని తీవ్రతరం చేస్తున్నారు.

ఈ కార్యక్రమం క్రింద పాక్ సైనికులు అంబేర్‌మానిక్, జగన్‌బజార్, హిన్నైసికర, ప్రాంతాల సరిహద్దులో దృఢమైనబంకర్లను నిర్మించినట్లు నేడు ఇక్కడికి అందిన వార్తలు తెలియజేసాయి.

బంగ్లాదేశ్ దక్షిణ సరిహద్దులో పాక్ సైన్యాలు శతఘ్నులు, ఇతర ఆయుధాలు కల యుద్ధ శకటాలను సిద్ధంచేసి ఉంచారు.

ఫేనీ ప్రాంతంలో 6స్థానాలలో 6పందల మంది పాక్‌సైనికులు వారికి తోడుగా రజాకార్లు, ముజహిద్‌లు ఆయుధ శకటాలను సిద్ధంచేస్తూ యుద్ధ సన్నాహాలు చేస్తున్నారు.

తూర్పు బెంగాల్ సరిహద్దు పట్టణమైన జారిగంజ్‌లో గత 7రాత్రులు నుండి "బ్లాక్‌ఔట్" జరుపుతున్నారు

ఇదిలా ఉండగా గత వారం రోజులుగా పాక్ సైనికులు త్రిపుర ప్రాంతంలో మన సరిహద్దు గ్రామాలపై నిర్విరామంగా కాల్పులు సాగిస్తున్నారనీ, ఈ సందర్భంగా పాలామంది మరణించటమూ, అస్తులునష్టం రాపటమూ జరిగిందనీ నిన్న త్రిపుర ప్రభుత్వం వెలువరించిన ప్రకటన తెలియజేసింది.

బిలోనియా పట్టణంపై నిన్న పాక్ సైనికులు పెట్రోలు బాంబులు విసిరారు. దీని వల్ల ఆపట్టణంలోని నాలుగు గృహాలు నిప్పంటుకున్నది. అగ్ని మాపకదళంవారు ఆ అగ్ని ప్రమాదాన్ని నివారించాలని ప్రయత్నించగా పాక్ సైనికులు అగ్నిమాపక దళం వారిపై కూడా కాల్పులు ప్రారంభించి వారా అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాలకు చేరకోనే వీలులేకుండా నిరోధించారు.

గత 5 రోజులుగా పాక్ సైనికులు ఆ పట్టణంపై జరుపుతున్న కాల్పుల ఫలితంగా 5గురు భారతీయులు తీవ్రమైన గాయాలకు గురియైనారనీ, భయాందోళనలతో ప్రజలు పట్టణాన్ని వదలి పారిపోతున్నారనీ వార్తలు తెలియజేశాయి

ధర్మనగర్ పోలీస్‌స్టేషన్ ప్రాంతంలోని రాజినగర్ గ్రామంపై పాక్ సైనికులు కాల్పులు జరపగా ఒకవ్యక్తి మరణించగనీ, ముగ్గురికి గాయాలయ్యాయనీ, రెండు పూరిండ్లు ధ్వంసమైపోయినాయనీ వార్తలు తెలియజేశాయి.

బంగ్లాదేశ్ పశ్చిమవిభాగంలోని రాజాసాహి కుష్టియా, జస్సోర్స్ ప్రాంతాలలోనిప్రజలు

(మిగతా 2వ పేజీలో)

భారత, పాక్ ప్రతినిధులతో ఉథాంట్ చర్చలు

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 20 (పి.టి.ఐ)

ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యదర్శి ఉథాంట్ నేడు భారత, పాకిస్తాన్ ప్రతినిధులతో వేర్వేరుగా జరిపిన చర్చలలో భారత ఉపఖండంలో పరిస్థితి విషమిస్తుండడంపట్ల తమ ఆందోళనను వ్యక్తంచేశారు.

అయితే ఈ చర్చలలో నిర్దిష్ట ప్రతిపాదనలేవీ సూచించలేదని తెలుస్తున్నది.

పరిస్థితి మరింతగా విషమించకోవడం వాంఛనీయం కాదని ఆయన సూచించారు.

ఉథాంట్‌తో జరిపిన చర్చలను భారత ప్రతినిధి శ్రీసమర్‌సేన్ ప్రభుత్వానికితెలియపరుస్తారు.

విల్లీబ్రాంట్‌కు నోబెల్ శాంతి బహుమతి

1966లో విదేశాంగ మంత్రి అయిన విల్లీ బ్రాంట్ 1969లో ఛాన్సలర్ అయినారు.

ఆస్లో, అక్టోబర్ 20 (రాయిటర్)

తూర్పు కమ్యూనిస్టు దేశాలతో సామరస్యం సాధించి యూరప్‌లో శాంతికి దోహదం చేసిన పశ్చిమజర్మనీ ఛాన్సలర్ విల్లీబ్రాంట్‌కు ఈ సంవత్సరం నోబెల్ శాంతి బహుమతి ఇచ్చారు.

రెండు ప్రపంచయుద్ధాలమధ్య కాలంలో జర్మనీ శాంతికాముక నాయకుడైన కార్ల్ వాన్ ఆసెట్స్కీ (1935) తర్వాత జర్మనీ జాతీయానికి శాంతి బహుమతి లభించడానికి ప్రథమం అసెట్స్కీ నాజీ నిర్బంధ శిబిరాలలోచర్మరణం పాలైనారు.

"పూర్వపు శత్రుదేశాలను స్నేహహస్తం చాచి, సామరస్యం సాధించినందుకు సమ్యగ్భావ దృష్టితో యూరప్‌లో శాంతికి దోహదం చేసినందుకు ఆయనకు శాంతి బహుమతి" ఇస్తున్నట్టు బహుమతి నిర్ణాయక సంఘం ప్రకటించింది.

నాజీపాలనలో నార్వేలో ప్రవాస జీవితం గడిపిన బ్రాంట్ యుద్ధానంతరం పశ్చిమ బెర్లిన్ మేయర్ అయిన సోషల్ డెమోక్రటిక్ పార్టీకి ఆయన అధ్యక్షులు

23 లేదా 24న పి.సి.సి

అడహాక్ కమిటీ సభ్యుల పేర్ల ప్రకటన

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులతో శంకర్‌దయాల్ శర్మ చర్చలు

హైదరాబాద్, అక్టోబర్ 20 (పి. టి. ఐ)

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్సు కమిటీస్థానే అడహాక్ కమిటీని రూపొందించే విషయమై అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ శంకర్ దయాల్‌శర్మ నేడు అనేకమంది కాంగ్రెసు నాయకులతో సంప్రదింపులు జరిపారు.

సగరానికి రాగానే ఆయన ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును కలుసుకున్నారు. ఆ తర్వాత మాజీ ముఖ్యమంత్రి శ్రీ రాసు బ్రహ్మానందరెడ్డిని కలుసుకున్నారు.

శ్రీ శర్మను కలుసుకున్నవారిలో మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ జె.వి.నరసింగరావు మాజీ హోంమంత్రి శ్రీ జలగం వెంగళరావు, మాజీ తెలంగాణా ప్రజా సమితి విధానసభా పక్షం నాయకుడు శ్రీ సూరత రామచంద్రారెడ్డి మొదలగు వారున్నారు. నేడు రాత్రి ఆయన ఉపముఖ్యమంత్రి శ్రీ టి. వి. సుబ్బారెడ్డిని, విధానసభాధ్యక్షులు శ్రీ దివటల రంగారెడ్డిని కలుసుకున్నారు. రేపు ఆయన డాక్టర్ ఎం.చెన్నారెడ్డిని కలుసుకుంటారు

అడహాక్ కమిటీ అధ్యక్షులు తదితర సభ్యుల నియామకం ప్రధానికే వదలివేయాలని తమను కలుసుకున్న వారందరూ అభిప్రాయపడ్డారని డాక్టర్ శర్మ నేడు రాత్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారని, కొంత మంది పేర్లనుకూడా సూచించారని వాదాపు అరడజను పేర్లు అలావచ్చాయని పీటిలో

(మిగతా 2వ పేజీలో)

ముఖ్యమంత్రితో చర్చలకు చెన్నారెడ్డి సంసిద్ధత

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ నూతన అడహాక్ కమిటిని ఏర్పాటు చేయడానికై ముఖ్యమంత్రి శ్రీ పి. వి నరసింహారావు, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డితో చర్చించడానికి తాను సిద్ధమేనని డాక్టర్ చెన్నారెడ్డి నేటి రాత్రి ఇక్కడ ప్రకటించారు.

తెలంగాణా అల్ప సంఖ్యాపర్గాల మనోగతులలో ప్రసంగిస్తూ, ఏకగ్రీవ జాతితయారు చేయవలసిన బాధ్యత ఉన్నదని గుర్తించినందుకే తాను స్నేహపూర్వకంగా ప్రకటనచేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు

అధికార కాంగ్రెస్‌లో తెలంగాణా ప్రజాసమితి విలీన ప్రసాపనమే ఈ అడహాక్ కమిటీ ఏర్పాటు అని ఆయన అన్నారు.

అడహాక్ కమిటీలో తెలంగాణాకు చోటు ఇంచే స్థానాలలో 70 శాతం ఇవ్వడం కాంగ్రెస్‌లో చేరిన పూర్వపు ప్రజాసమితి సభ్యులకు ఇవ్వడానికి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమ్మతించగలరా అని ఆయన అన్నారు.

అడహాక్ కమిటీ అధ్యక్ష పదవి విషయంలోకూడా తెలంగాణా ప్రజలకు ప్రధాని ఏమిచేస్తారో చూద్దామని తాను ఎదురుచూస్తున్నాననీ, ప్రధాని మరోవిధంగా నిర్ణయించినా "నేను అంగీకరిస్తాను" అని ఆయన అన్నారు.

షష్టిపూర్తి పథకానికి తెలంగాణా ప్రజలలో అత్యధికుల ఆమోదం

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 20

తెలంగాణా ప్రాంతం ప్రజలలో 99.99 శాతం ప్రజలు షష్టిపూర్తి పథకానికి అనుకూలంగా ఉన్నారని కేవలం .001శాతం ప్రజలు మాత్రమే "ఇప్పుడు-ఇక్కడే" ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం అని వాదిస్తున్నారని అధికార కాంగ్రెసులో విలీనమైన మాజీ తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

తెలంగాణా మైనారిటీస్ మహాసభ పక్షాన డాక్టర్ చెన్నారెడ్డినీ, మంత్రులు శ్రీ మానిక్‌రావు, శ్రీ అచ్యుతరెడ్డిలను అభినందించడానికి ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

లోక్‌సభ అర్ధాంతర ఎన్నికలలో బ్రహ్మాండమైన విజయం సాధించికూడా ప్రధాని తెలంగాణాసమస్య పరిష్కారం పట్ల ఆసక్తి కనపరచినందునను, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికార కాంగ్రెసుపార్టీ అధీనంలోనే ఉన్నందున సమస్యను పరిష్కరించే శక్తి వారికే ఉన్నందుపల్లనూ ప్రజాసమితిని కాంగ్రెసులో విలీనం చేశామని తాను ప్రకటించారు రానున్న ఎన్నికల్లో ప్రజాసమితి తెలంగాణాలోని మొత్తంసీట్లను గెలుచుకున్నప్పటికీ రాష్ట్ర విధానసభలో మైనారిటీగానే మిగిలిపోగలదని, విరీనీ కరణను వ్యతిరేకించేవారికి సమస్య పరిష్కారం పట్ల ఆసక్తిలేదని ఆయన అన్నారు.

బ్రహ్మానందరెడ్డిపై తనకు వ్యక్తిగత ద్వేషం లేదని, కేంద్ర ఎన్నికల సంఘానికి ఇటీవల పోటీ చేసినప్పుడు తన ఓటు ఆయనకే వేశానని శ్రీ చెన్నారెడ్డి ప్రకటించారు. శ్రీ బి. సత్యనారాయణరెడ్డి నాయకత్వానగల ప్రజాసమితిని గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదని ఆయన వ్యాఖ్యానించారు.

తెలంగాణా సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని, సాధ్యపడనప్పుడు మంత్రిపర్గం నుండి బయటికి వస్తామని శ్రీ మానిక్‌రావు చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని విడనాడలేదన్ని ప్రధాన మంత్రి కోర్కెపై ఒక ప్రయోగానికి అంగీకరించామని రెవిన్యూ మంత్రి శ్రీ అచ్యుతరెడ్డి చెప్పారు.

పార్లమెంటు సభ్యుడు బాలిస్టర్ అన్వర్ అలీఖాన్ సభకు అధ్యక్షత వహించారు. మైనారిటీస్ మహాసభ అధ్యక్షుడు నవాబ్ మీర్ తాహెర్ అలీఖాన్ స్వాగతోపన్యాసం చేశారు. ప్రధాన కార్యదర్శి శ్రీ మహమూదుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

హరిజన లపై దౌర్జన్యం

(ప్రతాప్‌గఢ్, అక్టోబర్ 20 (యు.ఎన్.ఐ)

తక్కువకూలీకి పనిచేయడానికి నిరాకరించారన్న కసితో, ఇక్కడికి మూడు కిలోమీటర్ల దూరాన ఉన్న బార్‌హుట్ గ్రామంలో వన్నెండుగురు హరిజనులను సవర్ణులు విపరీతంగా దెబ్బలు కొట్టారు.

రైల్వేబోర్డుకు ఇప్పటికీ చైర్మన్ని గంగూలీ వాదన

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (యు.ఎన్.ఐ)

నేను ఇంకా రైల్వేబోర్డు చైర్మన్‌నే" అని 8రోజుల క్రితం నిర్బంధంగా రిటైర్ చేయబడిన శ్రీ బి.సి. గంగూలీ నేడిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటించారు.

సరాయ్ రోహిల్లా రైల్వేస్టేషన్‌లోఎయిర్ కండిషన్ బోగీలో తనకైతానుగా విధించుకొన్న ప్రవాసం నుండి ఆయన బయటికి వచ్చి నాలుగురోజులైనది.

భవిష్యత్తులోగైకొనవలసినసదర్భలగురించి నిర్ణయించుకోవడానికై తమ "స్వామిజీదారి చూపుతారని"పేచిఉన్నట్టు ఆయనఅన్నారు ఇప్పటికి ఏమిచేయాలో ఆయన కు ఖచ్చితంగా తెలిసినట్టు కనిపించడంలేదు.

"నామనసు అయోమయంగా ఉన్నది. ఏది తప్పో, ఏది ఒప్పో నాకు తెలియదు. నా స్వామిజీనుండి సలహా లేనిదే కొత్తగా ఏమీ తలపెట్టదలచలేదు" అని ఆయన అన్నారు.

న్యాయకీర్తా! తన్యపహారాన్ని సాగించదలచారా అని ప్రశ్నించగా "స్వామిజీ" చేపితే అలాగే చేయగలనని ఆయన అన్నారు.

తాను అపసరించిన వైఖరిని సమర్థించుకొంటూ షేక్స్‌పియర్ నాటకాలైన "హామ్‌లెట్" "హామ్లెట్" నుండి ఉదహరణలతో గంటన్నరసేపు ఆయన చెప్పిన కథనాన్ని విలేకరులు ఓపికగా విన్నారు.

ఈ పృదహారం కోర్టుకు తీసుకుపోవడానికి ఎందుకు సంకోచిస్తున్నారని ప్రశ్నించగా ఆయన యిలా అన్నారు; "ఉద్యోగులు తమ కష్టనష్టాల నివారణకు విహితమైన పద్ధతులను నేను ఖచ్చితంగా పాటించవలసి ఉంది. మంత్రిని అపహరించిందెవరో నేను ముందుగా తెలుసుకోవాలి. ఆ విషయం మంత్రిని కలుసుకోవాలి. సంతృప్తికరమైన సమాధానం లభించకపోతే కో ఆర్డినేటింగ్ కార్యదర్శిని మంత్రిపర్గ కార్యదర్శినిఆయన ద్వారా ప్రధానినికలుసు కొంటాను.

రాజకీయ వాదుల అభిప్రాయాలను గౌరవించవలసిందని మంత్రి పర్గ కార్యదర్శి సలహా యిస్తే నేను దానిని సిరసావహిస్తాను

మంత్రిని సంప్రతించడమనే తొలిచర్య నైకొన్నారా అని ప్రశ్నించగా ఆలా చేయలేదని కోపంగా ఈ క్రింది విషయం తెలిపారు: "మంత్రిని నిరంతరం సంప్రదించడానికి ఉద్దేశించిన టెలిఫోన్‌ను ఎవరో విచ్ఛిన్నం చేస్తేనే నేనేమి చేయగలను"

ఇంకా రైల్వేబోర్డు చైర్మన్నే అని భావి

(మిగతా 2వ పేజీలో)

ముల్కీ నిబంధనలు:

హైకోర్టు ఫుల్ బెంచివిచారణ నిలుపుదలకు విఫలయత్నం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, అక్టోబర్ 20

ఐదుగురు జడ్జీల ఫుల్ బెంచిముందు కొనసాగుతున్న ముల్కీనిబంధనల చెల్లుబాటుపై విచారణను నిలిపివేయడానికి నేడు రాష్ట్ర ప్రభుత్వం యత్నించి విఫలమైనది.

ముల్కీ నిబంధనల అమలువల్ల హోదాను తగ్గించినందుకు అప్పీలుచేసిన అప్పలింటును అతని హోదాలో కొనసాగించి, లపర్డ్ ఉత్తరువును ప్రభుత్వం ఉపసంహరించుకోగలదని, అందువల్ల ఈ విచారణకు పునాది అయిన వ్యాఖ్యకారణమే లేనందున విచారణ కొనసాగించ నవసరం లేదని ప్రధాన ప్రభుత్వన్యాయవాది శ్రీ జి. వెంకటరామశాస్త్రి విజ్ఞప్తి చేశారు.

ఫుల్‌బెంచి విచారణ వ్యక్తులకోసంకాదని సమస్య విస్తృత పరధిని పరిశీలించాలని న్యాయమూర్తి శ్రీ కొండయ్య అభిప్రాయపడగా, ఫెల్‌బెంచికి నివేదించిదం ఏకేసులో జరిగిన సమస్యను చివరిసారిగా పరిష్కరించాలని న్యాయమూర్తి శ్రీ శ్రీరాములు అభిప్రాయపడ్డారు. విషయ ప్రాధాన్యతను సరించి దీన్ని పరిష్కరించి వేయడమే ఉచితమని న్యాయమూర్తి శ్రీ ఓబులరెడ్డి అభిప్రాయపడ్డారు.

ఆ తర్వాత ముల్కీనిబంధనల కొనసాగింపునకు వ్యతిరేకంగా న్యాయవాది శ్రీ పి. ఏ. చౌదరి తమవాదనను కొనసాగించారు.

చైనా వైఖరి మారిన సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (యు.ఎన్.ఐ)

బంగ్లాదేశ్ సమస్యపట్ల చైనావైఖరిలో చెప్పుకోదగిన మార్పు చోటుకు అప్పటు స్పష్టం అధికార ప్రతినిధి నేడిక్కడ వ్యాఖ్యానించారు.

భారత ఉపఖండంలో సంఘర్షణ చెలరేగేవరకూ చైనావైఖరి ఎలా ఉందలో తుందని ప్రశ్నించగా, అది కేవలం ఊహించవలసినదేననీ, అయితే ప్రపంచంలోని మరే ఇతరదేశంపలనే చైనాకూ తన జాతీయ ప్రయోజనాలకు భంగకరమైనదేదీ తంపెట్టక పోవచ్చుననీ, సంఘర్షణ ఉధృతం కావడం చైనాప్రయోజనకరంకాదనీ ఆయన అన్నారు.

చౌ ఎన్ లైతో కిసింజర్ చర్చలు

హాంగ్‌కాంగ్, అక్టోబర్ 20 (రాయిటర్)

అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్ చైనా పర్యటన కార్యక్రమానికి తుదిరూపం ఇవ్వడానికిగాను ఇక్కడికి వచ్చిన అయన సలహాదారు హెన్రీ కిసింజర్ చేరిన కొన్ని గంటలలోనే చైనా ప్రధాని చౌ-ఎన్-లైతోనూ తదితర చైనా నాయకులతోనూ చర్చలు జరిపారు.

పంచాంగం

గురువారం, అక్టోబరు 21

స్వస్తిశ్రీ దాంద్రమాన విరోధికృత్ నామ సంవత్సర కార్తీక శుక్ల విదియ సాయంత్రం గం. 6.03 ని.ల వరకు. తదువరి తదియ విశాఖ రాత్రి (తెల్లవారుజామున గం. 4-40 ని.ల వరకు. తర్వాత అనూరాధ వర్జ్యం ఉదయం గం. 8-18 ని.ల నుంచి గం. 10-49 ని.ల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, క్రీడాంగ సంబంధ విషయములకూ గృహనవనతియందు మార్పులకూ వ్యాపార సంబంధ విషయములకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలుచేయుటకూ, ప్రయాణములకూ, ఉద్యోగప్రయత్నములకూ స్పెక్యులేషన్‌కూ, బహిరంగసభలకూ శుభము

వ్యాపారరంగం:- వెండి బంగారములు, స్టాకులు, షేర్ల ధర హెచ్చును. జూనెలు, నూనెగింజలు, ప్రత్తి జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం, 21 అక్టోబరు 1971

"నిర్బంధ సమైక్య" రాజకీయాల బెడద

దశలవారీగా మంత్రులను నియమించే కార్యక్రమాన్ని ముగించడానికి శ్రీ వి. వి. నరసింహారావుగారు మరికొంత సమయం తీసుకుంటారు:- సూచనలు అలా కనబడుతున్నాయి:- ముఖ్యమంత్రిగారు ఒక్కొక్క అడుగూ చాలా వదిలంగా వేస్తున్నారు:- నేటి పరిస్థితులు ఎక్కడికక్కడ "చిక్కుముడి" పడి సమస్యలను అధికం చేశాయికనక శ్రీ నరసింహారావుగారు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు:- మంత్రిపదవి కావాలని నూటిగా అడిగేవారు డజన్లసంఖ్యలో ఉన్నారు:- పరోక్షంగా "రాయబారులను" పంపించి, తమ "బలాన్నీ" వలుకుబడినీ తమను సమర్థించేవారి సంఖ్యనూ వివరిస్తున్నవారు మరికొన్ని డజన్లమంది ఉన్నారు.

ముఖ్యమంత్రిగారికి "మూడు విభాగాల" ఆంధ్ర "ప్రదేశం" కొత్తకాదు:- మంత్రిపదవి నూతనం కాదు:- మంత్రిపదవి కావాలనే ప్రగాఢవాంఛను బహువిధాలుగా తెలియచేస్తున్నవారు అపరిచితులంతకంటే కారు;- ఐతే, నేటి సంరంభమంతా దేనికి? నూతనాధ్యాయం ప్రారంభమైంది కనుక నూతనావకాశాలు ఏర్పడ్డాయి:- చిరపరిచితులే మళ్లీ పరిచయం చేసుకుంటూంటారు.

మంత్రివర్గం ఏర్పాటు పూర్తికాలేదు;- ఇంతలో ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీని మార్చవలసిన కార్యక్రమం ప్రారంభమైంది:- ఢిల్లీనుండి యిక్కడకూ, యిక్కడనుండి ఢిల్లీకీ, మాన్యుల రాకపోకలు మొదలైనాయి.

నాయకులకు పదవులిచ్చి సత్కరించడానికి (1) మంత్రిమండలి, (2) ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ, (3) ఎన్నికల కమిటీ— ఉన్నాయి:- ఒకవిధంగా విభాగత్రయంలో దేనికి తగిన ప్రాముఖ్యం దానికుంది:- అన్నింటిలోనూ శ్రేష్ఠమైనదీ, అమూల్యమైనదీ మంత్రిపదవి:- ఒక వేళ మంత్రిపదవి దొరికినా, మహా అయితే ఐదుమాసాల భాగ్యమే కదా అని పామరులనుకొంటారు;- రాజకీయ రంగంలోని మర్మాలు తెలిసినవారు అంత తేలికగా ఆలోచించలేరు:- ఐదుమాసాలు కుర్చీలో కూర్చోవడానికి అవకాశమిస్తే ఏమో, ఎవరు చెప్పగలరు, ఐదు మాసాలే ముందుకుసాగి ఐదుమాసాల ఐదుసంవత్సరాలవుతాయేమో?

ఆంధ్రప్రదేశం యివాళ ఖచ్చితంగా మూడువిభాగాల ఫెడరేషన్;- కాదనుకోవడం భ్రాంతి:- తెలుగు సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులు ఇప్పటికీ మూడు భాగాలుచేసి విక్రయిస్తారు:- ప్రాంతాల పేర్లనుకూడా మార్చలేదు:- 'ఆంధ్రా', "సీడెడ్", "నైజామ్" అని ప్రకటిస్తారు.

రాజకీయాలలో కూడా [కాంగ్రెస్ అని ప్రతిసారీ వివరించడం పునరుక్తిదోషానికి పాల్పడుతుంది] అదే సూత్రాన్ని అనుసరిస్తారు:- ఆంధ్ర - రాయలసీమ - తెలంగాణా;- తేడా పేర్లలోమాత్రమే ఉంది.

తెలంగాణాకు ముఖ్యమంత్రి పదవి;- రాయలసీమకు ఉపముఖ్యమంత్రి పదవి:- అంచేత ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షపదవి "ఆంధ్రా" జిల్లాలకు ఇవ్వాలని ఢిల్లీ అధిష్ఠానవర్గం నిశ్చయించినదట:- న్యాయమేకదా?- సర్వప్రాంత సమానత్వాన్ని పరిరక్షించడంలో ఢిల్లీ అధినాయకులు వారికి వారే సాటి;- మూడుప్రాంతాలూ వేర్వేరని ప్రతిఘట్టంలోనూ, ప్రతి సమయంలోనూ గుర్తుచేసి, నాటాలువంచే మహామాన్యులే, ఆంధ్రప్రదేశ్ సమైక్యాన్ని ఏమైనా సరే రక్షిస్తామంటారు:- వేర్పాటు ధోరణులను ప్రతిఘటిస్తామంటారు:- ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు పనికిరాదంటారు:- ఎందువల్ల?- ప్రత్యేకరాష్ట్రం ఏర్పడితే ముంచుకొచ్చే ప్రమాదమేమిటి?

సమైక్య రాష్ట్రమే అన్నివిధాలా శ్రేయస్కరమంటారు:- మంచిది:- వారి మహదాశయాన్ని అంగీకరించుదాము:- ఐతే, రాష్ట్రాన్ని ఏకఖండంగా చూడగలిగేశక్తి వాళ్లలోనే ఎందుకు నశించింది:- ఆ యా పదవులు నిర్వహించడానికి ఎవరు సమర్థులో, ప్రతిభావంతులో, యోగ్యులో, ఆలోచించి ఎంపికచెయ్యాలిగాని, మూడు వాటాలువేసి పదవుల్ని పంచడం దేనికి?- రాష్ట్రాన్ని ఏకఖండంగా చూడలేని నాయకులు రాష్ట్ర సమైక్యాన్ని కాపాడాలని నినదిస్తే హాస్యాస్పదంగా ధ్వనించదా?

మూడు ప్రాంతాల అభివృద్ధిలోనూ ఎగుడుదిగుడులున్నాయి:- వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువ సహాయంచేసి, ముందుకు వచ్చే అవకాశాలన్నింటినీ కల్పించాలి — అంటారు:- విధిగా సహాయం చెయ్యాలి:- ఐతే, అది ఆర్థికరంగానికి సంబంధించిన సమస్య:- అధికార కాంగ్రెస్‌పార్టీ యంత్రాంగానికి కూడా అదే సూత్రం వర్తిస్తుందా?- ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ అధ్యక్షపదవికీ, సెక్రెటరీల పదవులకూ, సమర్థులైన ప్రతిభావంతులైన, వ్యక్తులు కావాలా?- ఎటువంటి అర్హతలూ లేకపోయినాసరే, ఫలానా ప్రాంతం వ్యక్తులే కావాలా?- ప్రతిభ ఒక భూభాగానికి ఉండదు:- వ్యక్తులకుంటుంది.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షపదవికి మూడు ప్రాంతాల పెత్తందారులూ "గూడుపుఠాణీ" చేస్తున్నారు:- బలవంతులు తమకే కావాలంటున్నారు;- కోస్తాజిల్లాల అమాత్యమణులు తమ కులం వారికే యివ్వాలని గట్టిగా సిఫార్సులు చేస్తున్నారు: అర్హత, యోగ్యత, అనుభవం, కార్యదక్షతా, ఉన్నవారిని పార్టీలో నుబేదార్లు "వీళ్ళంతా కుర్రవాళ్ళు" అని ముద్రవేసి వెనక్కి నెట్టడానికి నడుం బిగించారు.

యువతరాన్ని ప్రోత్సహించాలనీ, అతి దీర్ఘకాలం పెత్తనం చెలాయించిన వాళ్లు విశ్రాంతి తీసుకోవాలనీ ప్రధాని శ్రీమతి గాంధీ గారు పదే పదే హెచ్చరిస్తున్నారు:- మంత్రివర్గంలో వి భి న్న వర్గాలకూ, ప్రాంతాలకూ ప్రాతినిధ్యం చాలా అవసరమనే నూత్రాన్ని ఆమోదించినా, పార్టీ యంత్రాంగం సంగతేమిటి?

ముఖ్యమంత్రి తెలంగాణా;- ఉపముఖ్యమంత్రి రాయలసీమ;- పార్టీ అధ్యక్షుడు సర్కారు జిల్లాలు;- అందులోనూ ఒకానొక కులమే "అధ్యక్షత వహించాలి."- ఎంచేత?- పార్టీలో ఆదర్శాలు నశించాయి;- పరస్పర విశ్వాసం హరించింది;- ఒక ప్రాంతంవారిని చూస్తే మరోప్రాంతం వారికి అనుమానం;- నిష్పాక్షికంగా ప్రవర్తిస్తారనే నమ్మకం ఎవరికీ ఎవరిమీదా లేదు;- అంచేత ఒక పదవి మీద మరొక పదవి నిమావేస్తుంది;- దీన్నే "బ్యాలెన్స్ ఆఫ్ టెర్రర్" అంటారు.

రాష్ట్ర సమైక్యంమీద ఎవరికీ నమ్మకంలేదు;- దాన్ని కాపాడాలనే అభిలాష అందరిలోనూ శూన్యం;- మూడు వే ర్వే రు ప్రాంతాలనీ వాటిని ఏకఖండంగా, అతికించడం సాధ్యంకాదనీ, నాయకులందరికీ తెలుసును;- యిలాంటి "నిర్బంధ సమైక్యం" దేనికి?- భావసమైక్యం ఎన్నటికీరాదని ఆచరణద్వారా నాయకులే నిరూపిస్తున్నారు;- అడుగడుగునా యి లా పదవుల పంపకాల సంరంభంతో తాను హైరానపడి, ప్ర జ ల్ని బాధపెట్టేకంటె, "ప్రదేశ్"ను విడగొట్టి, మూడు రాష్ట్రాలుగా పునర్నిర్మిస్తే అందరికీ హాయిగా ఉంటుంది. అది ఎంత త్వరలో జరిగితే అంత మంచిది.

కేంద్ర నీటిపారుదల అధికారులతో సమీక్ష పరం ఖాట్మాండులోనా

ఖాట్మాండు, అక్టోబర్ 20 (యు.ఎన్.ఐ)

కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖ కార్యదర్శి శ్రీ బి.వి. వచేల్ నా య క త్వంలో ఆరుగురు అధికారులు సభ్యులుగా గల ప్రాతినిధ్యవర్గం నేపాల్‌లోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులను గూర్చి నేపాల్ నీటిపారుదల శాఖ కార్యదర్శితో చర్చలు జరిపేందుకై నేడిక్కడికి వచ్చారు.

కోసీనది వదమటి కాలువ త్రవ్వకం విషయంపై ముఖ్యంగా ఈ సందర్భంలో చర్చలు జరుగుతాయి ఈ కాలువ నిర్మాణానికై స్వర్గీయ లాల్‌బహదూర్‌శాస్త్రి శంకుస్థాపన చేశారు. కాని ఇంతవరకూ ఆకాలువ త్రవ్వకం పనులు ప్రారంభమే కాలేదు. ఈ కాలువ త్రవ్వకంవల్ల బీహార్ నేపాల్‌లలో చాలా ఎక్కువ ప్రాంతాలకు నీటిపారుదల సౌకర్యం ఏర్పడుతుంది.

కేంద్ర నీటిపారుదలశాఖ మంత్రి ఈ సందర్భంగా నేపాల్‌సందర్శించే అవకాశం ఉంది.అయితే ప్రస్తుతం ఈవిషయమైజరిగే చర్చల ఫలితం ఆధారంగా ఆ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరుగుతుంది

రేపు అంబర్‌పేటలో ప్రశాంతి విద్వన్మహాసభ

హైదరాబాద్, అక్టోబర్ 20

తూర్పు అంబర్‌పేట రోడ్డు ప్రాంతంలోని "బృందావనము" లో ఈ నెల 22వ తేదీ శుక్రవారం నుండి 24 వ తేదీ ఆదివారంవరకు మూడురోజులపాటు భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యాన ప్రశాంతి విద్వన్మహాసభ జరుగుతుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. వి. నరసింహారావు సభకు ప్రారంభోత్సవం చేస్తారనీ, ఈ సందర్భంగా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా తమ దివ్య సందేశం ఇవ్వడానికై అనుగ్రహించారనీ, పురజనులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలనీ సేవా సమితి ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

టెలిఫోన్ ఆపరేటర్స్ సంస్థలో కొన్ని విభాగాల సిబ్బంది తలే ఆఫ్

మద్రాస్, అక్టోబర్ 20 (యు. ఎన్.ఐ)

సమస్యల పరిష్కారానికిగాను కొన్ని విభాగాలలోని కార్మికులు పనివేగంతగ్గించి ఉద్యమం ప్రారంభించినందువల్ల ఉత్పత్తి ఆగిపోయినదనీ, అందువల్ల విడిభాగాలను మార్చే విభాగంలోను, ఇన్‌స్పెక్షన్ సెక్షన్‌లోనూ 220 మంది ఉద్యోగులన్లు 'లేఆఫ్' చేసినట్టు హిందుస్తాన్ టెలిప్రింటర్స్ అధికారులు ప్రకటించారు.

ఆరుగురు కార్మికులను సస్పెండ్ చేసారు.

బట్టలవర్తకుని వేషంలో సంచారం సేకరిస్తున్న పాక్‌గూఢచారి అరెస్టు

జలపాయ్, అక్టోబర్ 20 (యు. ఎన్. ఐ)

జలపాయగురి జిల్లాలోని మానిక్‌గంజ్ గ్రామంవద్ద ఫజుల్ అల్‌హక్ అనే పాక్ గూఢచారిని సరిహద్దు రక్షణదళం నిన్న అరెస్టు చేసినట్టు నేడిక్కడికి అందిన వార్తలు తెలియజేశాయి

బంగ్లాదేశ్‌లోని మైమెన్‌సింగ్ జిల్లాకు చెందిన తంగెయిల్ శాంతి సంఘం అధ్యక్షుని సంతకంతో గూఢచారి పోటోతో సహా ఉన్న గుర్తింపుకార్డుకు సరిహద్దు రక్షణదళం అతనినుండి స్వాధీనం చేసుకున్నాయి.

బట్టల వర్తకుడులాగా నటిస్తున్న ఈ పాక్ గూఢచారిని ముక్తివాహిని గెరిల్లాలు తరిమికొట్టగా అతడు సరిహద్దులు దాటి వచ్చి బంగ్లా శరణార్థుల శిబిరాలవద్ద సమాచారాన్ని సేకరించే ప్రయత్నాలు చేస్తుండగా అతనిని సరిహద్దు రక్షణదళం వారు అరెస్టు చేశారు.

పొగాకు, పంచదార, వస్త్రాలపై ఎక్సయిజు సుంకం కొనసాగింపు

ఆదాయ పరిత ఆర్థిక పరిశోధన సంస్థ సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (పి.టి.ఐ., యు.ఎన్.ఐ)

పొగాకు, పంచదార, వస్త్రాలపై ఎక్సయిజు సుంకాన్ని విధించే ప్రస్తుత విధానాన్ని కొనసాగించాలని అనువర్తిత ఆర్థిక పరిశోధనా వ్యవహారాల జాతీయ సంస్థ సూచించినది.

అమ్మకం పన్నుకు బదులుగా ఎక్సయిజు సుంకం విధించే పద్ధతిని ఇంకా ఎక్కువమంది వాడే నరుకులకు విస్తరించాలని కూడా ఈసంస్థ సూచించినది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అమలులో ఉన్న అమ్మకం పన్ను విధానాన్ని కొనసాగించాలని అనువర్తిత ఆర్థిక పరిశోధనా వ్యవహారాల జాతీయ సంస్థ సిఫార్సు చేసినది. ఈ సంవత్సరం (1970-71) మన రాష్ట్రానికి దీనిమూలంగా 46-8 కోట్లరూపాయలు ఆదా కాగలవని అంచనా.

రాష్ట్ర ప్రభుత్వం కోరికను పురస్కరించుకొని ఈసంస్థ ఈవిషయమై పరిశీలన జరిపినది. అయితే రెండుసార్లు పన్నువడగల అవకాశం ఉన్న మూడుపద్దుల విషయంలో మినహాయింపు ఉండాలని ఈసంస్థ సూచించినది. ఆమూడు పద్దులు 1. ధాన్యం బియ్యం 2. గోధుమలు గోధుమలతో తయారయ్యే వస్తువులు. 3 పప్పు దినుసులు-పప్పులు.

మూడు లక్షలు-ఆపైన, టర్నోవరుఉన్న వ్యాపారులమీద "కనీసం రెండు సంవత్సరాల వరకు" అదనపుపన్నును రద్దుచేయాలనికూడా ఈసంస్థ సూచించినది.

కనీస టర్నోవరు పరిమితిని 25000 రూపాయలకు పెంచాలని, కనీస రిజిస్ట్రేషను పరిమితిని 10,000 లకు పెంచాలని, ఈ సంస్థ సూచించినది. ఒకేసారి పన్ను పడే నరుకుల వ్యాపారం చేసే డీలర్లకు పదిపేల టర్నోవరు వరకు పన్ను మినహాయింపు ఉండాలని సూచించారు.

స్వంతంగా అంచనా వేసుకొని నెల నెలా పన్ను చెల్లించే విధానాన్ని ఈ సంస్థ సూ చి ం చి న ది. తిరిగి చెల్లించవలసిన మొత్తాలమీద, అసెస్మెంట్ల వల్ల ఏర్పడిన దయితే మూడు మాసాలకు మించినప్పుడు ఇతరంగా ఏర్పడినదయితే ఆరు మాసాలు దాటినప్పుడు వడ్డీ చెల్లించాలని ఈ సంస్థ సూచించినది.

అమ్మకం పన్ను ద్వారా 1967-68 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వానికి 9-6 కోట్ల ఆదాయం రాగా, 1968-69లో అది 41-4 కోట్లయినది. 1970-71లో 46-3 కోట్లు ఉండగలదని అంచనా. రాష్ట్రప్రభుత్వం మొత్తం రెవిన్యూ ఆదాయంలో అమ్మకం పన్ను ద్వారా వచ్చే ఆదాయం 1967-68 లో 15-7 శాతం, 1968-69 లో 18-8 శాతం.

కొన్ని సందర్భాలలో ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో వా డే పరికరాలు, వాహికల విషయంలో పన్నురేట్లవల్ల ఉత్పత్తి రేటు తగ్గినదని ఈ సంస్థ అంగీకరించినది. అయితేవీటిపీద మనరాష్ట్రంలో ఉన్న పన్ను రేటు మిగతా రాష్ట్రాలలో ఉన రేటుకన్నా అధికమే మీ కాదు. అయితే మిగతా రాష్ట్రాలు వీనికి పన్నును పూర్తిగా మినహాయించడంగానీ లేక కన్సెషను రేట్లను అమలు జరపడంగాని చేస్తున్నాయి. మనరాష్ట్రంలో కూడా అలాంటి కన్సెషన్లను ప్రవేశపెట్టాలని ఈ సంస్థ సూచించినది

గంగ లీ వాదన

(1వ పేజీ తరువాయి)

స్తుంటే బోర్డు ఆఫీసుకు ఎందుకు వెళ్ళడం లేదని ప్రశ్నించగా ఆగ్రహంతో ఆయన యిలా అన్నారు. "నానుండి దానిని సురక్షితంగా కాపాడడానికి రైల్వే భద్రతాదళం రైల్వే బోర్డు ఆఫీసును చుట్టుముట్టి ఉండగా ఎలా వెళ్ళగలను?"

"నేను యిందినుండే పని చేస్తున్నాను" అని ఆయన అన్నారు.

మరి రైల్వేబోర్డుకు మీద వరికీలించిన వైళ్ళు వంపుతున్నారా అని ప్రశ్నించగా కొన్నిటిని తాను రిజిస్టర్‌పోస్టుద్వారా వంపానని, అయితే అధిక భాగానికి ముట్టినట్టు రసీదులు రాలేదని ఆయన అన్నారు.

"స్వప్రయోజనవరులు"నుండి రైల్వేలను కాపాడడానికి తాను యత్నించినందువల్లనే ఇదంతా జరిగినదని ఆయన పదేపదే పేర్కొన్నారు.

వర్తమాన సంవత్సరానికి రైల్వేల ఆదాయపరిశీలనలో లెక్కలు తారుమారుగా చూపారనీ, ఆదాయాలను తక్కువగా చిత్రించే సమాచారం రైల్వే మంత్రికి నివేదించారనీ ఆయన అన్నారు.

భారత ప్రభుత్వానికి యుగోస్లావియా అధ్యక్షుని ప్రశంస

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (యు.ఎన్.ఐ)

ఒంగ్లాదేశ్ కాందిశీకులకు అత్యంత ప్రాథమికమైన జీవన సౌకర్యాలను కల్పించడానికి కృషిచేయడం, కాందిశీకులు సురక్షితంగా స్వస్థలాలకు వెళ్లేటట్టు తోడ్పడం యావత్ ప్రపంచ బాధ్యత అని యుగోస్లావియా అధ్యక్షుడు టిటో నేడు స్వదేశానికి వచనమైవెడుతూ ఒక ప్రకటనలో ఉద్ఘాటించారు

ఈ ప్రకటనను విమానాశ్రయంలో విడుదల చేశారు.

కాందిశీకులకు శక్తికిమించి సహాయం చేస్తున్న భారత ప్రభుత్వాన్ని టిటో ప్రశంసించారు.

ఢిల్లిలో తాను కొద్దిరోజులే ఉన్నప్పటికీ ఈ పర్యటన ఎంతోప్రయోజనం కలిగించినదనీ ఉభయ దేశాల మధ్య సంబంధాలను గురించి, అనేక అంతర్జాతీయ సమస్యలను గురించి చర్చించే అవకాశం లభించినదనీ ఆయన పేర్కొన్నారు.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులలో అలీన దేశాల భావాలతో తాము ఏకీభవిస్తున్నామని ఆయన వివరించారు. గతంలో వలెనే ఈసారి కూడా భారతదేశ సందర్శన వల్ల తాను, భారత ప్రజలు అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని గురించి ఇతోధికంగా తెలుసుకొనే అవకాశం కలిగినదని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రపతికి, ప్రధానికి భారత ప్రజలకు ఆయన కృతజ్ఞత తెలిపారు.

దోనెపాముల గామ పంచాయతీకి బహుమతి

మునుగోడ్, అక్టోబర్ 20

మునుగోడ్ పంచాయతీ సమితిలో ఈ నెల 8వ తేదీవరకు సమాజాభివృద్ధి వారోత్సవాలు నిర్వహించారు.

వ్యవసాయము, పశుగణాభివృద్ధి, వైద్య, ఆరోగ్యము, కుటుంబనియంత్రణ, విద్య పరిశ్రమలు, మహిళా సంక్షేమము మొదలైన వాటిపై ప్రదర్శనలు ఏర్పాటుచేసారు. యువకులు, విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు.

వారోత్సవాలు, ఎగ్జిబిషన్‌లకు నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కుంభం రంగారెడ్డి ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ వి. పుల్లారెడ్డి అధ్యక్షతవహించారు

నూటికి నూరుపాళ్ళు పన్నులు గత నెల ఆఖరిలోగా వసూలుచేసిన దోనెపాముల గ్రామ పంచాయతీకి బహుమతి ఇచ్చారు. పాఠశాల పరీక్షలలో ఉత్తమ ప్రవర్తనగల విద్యార్థిని ఎంపికచేసి బహుమతి అందచేసారు

యుద్ధ సన్నాహాలు

(1వ పేజీ తరువాయి)

సరిహద్దులనుండి 30 కిలోమీటర్ల దూరంగా లోగా కనపడకుండా ఉండేట్టు పాక్ సైనికులు బంగ్లాదేశ్ ప్రజలను తరిమి కొడుతున్నారనీ, హత్యాకాండ సాగిస్తున్నారనీ కూడా తెలియవచ్చింది.

పాక్ సైనికులు మన సరిహద్దుల్లోని గ్రామాలైన గోపాలపూర్, ఫిరోజ్‌పూర్, నటిపొంట, మోనాఖలీ, శివపూర్, బిళ్వనాథపూర్‌లపై దాడి జరిపి అధమం 50 మంది భారతీయ యువకుల చంపివేశారనీ, అనేక పూరిండ్లకు నిప్పంటించి పారిపోయారనీ వార్తలందాయి.

సైనికస్థావర నిబంధనలను అతిక్రమిస్తూ పాక్ సైనికులు దౌలతాపూర్ పోలీస్‌స్టేషన్ ప్రాంతానికి 5 కిలోమీటర్ల దూరంలోని మహేష్‌గంజ్‌వరకు తమవటాలంతో నిడుకున్నట్లు నేడందిన వార్తలు తెలియజేశాయి.

మన సరిహద్దులనుండి 5 కిలోమీటర్ల దూరంలోనేఉన్న మెహర్‌పూర్‌వద్దకూడా పాక్ సైనికులు హెచ్చుసంఖ్యలోచేరి యుద్ధ సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలందాయి.

శంకర్ దయాల్ శర్మ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

మంత్రుల పేర్లుకూడా ఉన్నాయని ఆయన అన్నారు.

అడహాక్ కమిటి అధ్యక్షుడు కోస్తా జిల్లాలకు చెందినవ్యక్తి కావాలని చాలా మందినూచించారనిఅయితేకొందరుఅలా ప్రాంతాన్ని పరిమితం చెయ్యరాదని, మరికొందరు ముఖ్యమంత్రికి అండగా ఉండే వ్యక్తి కావాలని సూచించారని ఆయన చెప్పారు.

అడహాక్ కమిటి సభ్యులపేర్లు 23 లేదా 24వ తేదీన ఢిల్లీలో ప్రకటిస్తారని ఆయన చెప్పారు

శ్రీ శర్మ రేపు ఢిల్లీకి బయలుదేరుతున్నారు. శ్రీ శర్మతోబాటు ముఖ్యమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుకూడా రేపు ఢిల్లీ వెళ్ళుతారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్యతోను, తదితర అధిష్ఠానవర్గం సభ్యులతోనూ ముఖ్యమంత్రి అడహాక్ కమిటి సభ్యుల నియామకం విషయమై చర్చలు జరుపుతారు.

శ్రీ పి. వి. నరసింహారావు మరో ఏడుగురిని మంత్రివర్గంలోనికి తీసుకుంటారని ఈ రెండురోజుల్లో వారి పేర్లనుకూడా ఖాయం చేస్తారని ఇక్కడ అభిజ్ఞులు భావిస్తున్నారు

అడహాక్ కమిటి అధ్యక్షపదవికి ఈ ఏనిమిదిపేర్లు వచ్చినట్టు తెల్సున్నది: శ్రీ పీడతల రంగారెడ్డి, శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ తోటరామస్వామి, శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, శ్రీ ఎం. వి కృష్ణారావు, శ్రీ నన్నపనేని వెంకటరావు, శ్రీ అల్లూరి బాపనీడు, శ్రీ ఎస్. బి. వి బి కె. సత్యనారాయణరావు.

ప్రస్తుత పి. సి. సి.ని రద్దు చేయవలసిన అవసరమే లేదని మాజీ ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వాదించినట్టు తెలుస్తున్నది ప్రజాసమితి కాంగ్రెస్‌లో విలీనమైనందున దాని ప్రతినిధుల వజ్రాన సంప్రదింపులకు దిగే అధికారం డాక్టర్ చెన్నారెడ్డికి లేదని తెలంగాణా కాంగ్రెస్‌ను నాయకులు కొందరు వాదించినట్లు కూడా తెలుస్తున్నది.

యువజన కాంగ్రెసువజ్రాన శ్రీ ఇంద్రసేనారెడ్డి నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం డాక్టర్ శర్మను కలుసుకొని అడహాక్ కమిటీలో సగానికి సగం స్థానాలు యువజన కాంగ్రెసు వారికివ్వాలని కోరారు

కర్చన మాలిన్యాన్ని తొలగించే కొత్త సాధనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (యు.ఎన్.ఐ)

కర్చన మాలిన్యాన్ని తొలగించే ఒక సాధనాన్ని జాతీయ పరిశోధనాభివృద్ధి కార్పొరేషన్‌వారు తయారు చేసారు.

ఈ సాధనంవల్ల లోహాలపై పేరుకుపోయిన కర్చన మాలిన్యాన్నికూడా తొలగించవచ్చు.

క్రీడాభూమి

ప్రపంచహాకీ;

ప్రాథమిక పూల్ పోటీలలో మనదేశానికి డిస్టింక్షన్

బార్సెలోనా, అక్టోబర్ 20 (ఎ. ఎఫ్. పి)

ప్రపంచ హాకీపోటీలలో ప్రాథమిక పూల్ పోటీలలో భారత పాకిస్తాన్ జట్లు డిస్టింక్షనులో వచ్చాయి.

పూల్ "ఏ"లో మొత్తం నాలుగు పోటీలనూ గెలుచుకొని ప్రథమ శ్రేణిలో భారత జట్టు ఉన్నది. గోల్ నిష్పత్తిలోకూడా మనజట్టుదే వైచేయి మనగోల్ నిష్పత్తి 5-0.

స్పెయిన్ చేతుల్లో ఓడిపోయినప్పటికీ పదకొండు గోల్సుచేసి గోల్ స్కోరర్స్‌లో పాకిస్తాన్‌జట్టుది వైచేయి

శుక్రవారంనాడు మనజట్టుకూ పాకిస్తాన్ జట్టుకూ సెమీఫైనల్సు జరుగనున్నవి. అయితే స్పెయిన్‌తో ఓడిపోయిన తర్వాత జట్టులోనుండి ఇద్దరిని తొలగించి మరో ఇద్దరిని పాకిస్తాన్ చేర్చినది. సలీం షెర్వానీకి బదులుగా మహమ్మద్ అస్లమ్‌ను, ఇస్తాహుద్దీన్‌కు బదులుగా మహమ్మద్ అష్రాఫ్‌ను వీరు కొత్తగా చేర్చారు.

జర్మనీ జట్టును 2-0 గోల్సుతో ఓడించి కెన్యా కూడా నేడు సెమీఫైనల్సు చేరుకున్నది కీన్యా శుక్రవారంనాడు స్పెయిన్‌తో సెమీఫైనల్సు ఆడుతుంది

* * *

సర్వీసెస్ ఫుట్‌బాల్ పోటీలలో ఢిల్లీ జట్టుపై హైదరాబాద్ గెలుపు

పానాజి, అక్టోబర్ 20 (యు.ఎన్.ఐ)

ఇక్కడ జింఖానా మైదానంలో జరుగుతున్న అఖిలభారత సివిల్ సర్వీసెస్ ఫుట్‌బాల్ పోటీలలో హైదరాబాదుకు చెందిన రీజనల్ స్పోర్ట్సుబోర్డు జట్టు ఢిల్లీ ఇ. ఎస్. అండ్ టేకింగ్ జట్టును 2-1 గోలుతో ఓడించినది.

గత సోమవారంనాడు ఈ ఉభయజట్టు ఒక్కొక్క గోలుచేయగా ఆట డ్రా అయినందున నేడు తిరిగి ఆడారు.

విగ్రహాల స్థాపన వ్యవహారాల సంఘం పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (యు ఎన్.ఐ)

విగ్రహాల స్థాపనకై కేంద్ర గృహవసతి శాఖ ఏర్పాటు చేసిన సంఘాన్ని కేంద్ర ఆరోగ్య గృహవసతి శాఖమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ అధ్యక్షతలో పునర్నిర్మించారు.

16 మంది సభ్యులుగల ఈ సంఘం ఢిల్లినగరంలో ఏయే ప్రదేశాలలో ఏయే స్వాతంత్ర్య యోధుల విగ్రహాలు నెలకొల్పాలో ఏయేనమూనాలలో కట్టడాలు నిర్మించాలో ప్రభుత్వానికీ, తదితర అధికార సంస్థలకు సూచనలు చేస్తుంది.

ఈ సంఘం ప్రథమదశలో మూడు సంవత్సరాలపాటు అమలులో ఉంటుంది. ఈ కాలాన్ని ప్రభుత్వం అప్పటి అవసరాన్నిబట్టి పొడిగించే వీలుకూడా ఉన్నది.

ఈ సంఘంలో సభ్యులుగా కేంద్ర గృహవసతి శాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్, ఢిల్లిప్రాంతం లెఫ్టినెంట్ గవర్నర్, ఢిల్లీ మేయర్, పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు వీలుమోడి, ఎ. వి అలగేశన్ చందూలాల్‌చంద్రదర్, గంగాశరణసిన్హా, ఎస్ నరుల్‌హసన్‌లు, న్యూఢిల్లి మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు, ఇ. ఎల్ కాజీ శ్రీమతి షోనారే, శిల్పి శ్రీ ఎ. వి కన్‌లిన్‌డే, కేంద్ర పి. డబ్ల్యు. డి. శాఖ ముఖ్య శిల్పి, పట్టణ ప్రణాళికా సంస్థముఖ్య అధికారి, ప్రభుత్వసంస్థల భవనాల నిర్మాణ శాఖ డైరెక్టర్ శ్రీ ఎమ్. ఎమ్. రెడ్డి ఎంపిక అయినారు

24 పరగణాల జిల్లాలో ఐదుగురు తీవ్రవాదుల కాల్చివేత

కలకత్తా, అక్టోబర్ 20 (పి.టి.ఐ)

24 పరగణాల జిల్లా, బారసాత్ ప్రాంతంలో నేటి ఉదయం పోలీసులతో జరిగిన సాయుధ సంఘర్షణలో ముగ్గురు తీవ్ర వాదులు మృతిచెందారు

లక్ష్మీనారాయణ, పయోనీర్ కాలనీలలో తీవ్ర వాదులకోసమై గాలిస్తున్న పోలీసులపై కొంత మంది యువకుల గుంపు బాంబులు, పైపులు పదార్థాలతో దాడి చ

మన విమానాలు గగన పరిధిని దాటాయనే ఆరోపణ ఖండన

న్యూఢిల్లీ, అక్టోబర్ 20

భారత వైమానిక దళానికి చెందిన విమానాలు పాకిస్తాన్ గగన పరిధిని అతిక్రమించినట్లు వచ్చిన ఆరోపణలను రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఖండించారు.



టెక్నోక్రాట్స్ పారిశ్రామికవాడకు బాలానగర్‌లో మంగళవారంనాడు కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ మొయినుల్ హక్ చౌదరి ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం. చిత్రంలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, పరిశ్రమలమంత్రి శ్రీ చొక్కారావుకూడా ఉన్నారు.

తగ్గింపు అమ్మకం

రంజాన్ ఈద్ వరకు పొడిగించబడింది

అన్నిరకాలలో అత్యుత్తమమైన ఎంపికకు

విచ్చేయండి:

శారీ ఎగ్జిబిషన్

సి.ఎల్.ఎస్. బుక్‌షాపు పైన సూపర్‌బజార్ ప్రక్కన, నాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాద్

రోజూ ఉదయం 10-30 నుండి రాత్రి 8-30 వరకు తెరచివుంటుంది

A.A.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సాంకేతిక విద్యాశాఖ

తెలంగాణా ప్రాంతం-హైదరాబాద్‌లోని నాగార్జున సాగర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఎడ్మిషన్లు

ప్రకటన

1. హైదరాబాద్ నాగార్జునసాగర్ ఇంజనీరింగ్ కళాశాలలో 1971 నవంబర్ నుండి ప్రారంభం కానున్న విద్యాసంవత్సరానికి సివిల్, ఎలక్ట్రికల్ మెకానికల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ సంవత్సరాల డిగ్రీ కోర్సులో మొదటి సంవత్సరంలో ప్రవేశానికి గణితములు, ఫిజికల్ సైన్సులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్మీడియట్ స్టడీస్ బోర్డుచే నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలో ఉత్తీర్ణులైనట్టి తెలంగాణా ప్రాంతం (ఖమ్మం జిల్లాలోని భద్రాచలంప్రాంతం మరియు నల్గొండ జిల్లాలోని మునగాల ప్రాంతం మినహా) అభ్యర్థుల నుండి నిర్ణీతఫారాలలో దరఖాస్తులు 6-11-71 తేదీలోపుగా హైదరాబాద్ నాగార్జునసాగర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌కు అందజేయునట్లుగా కోరుచున్నారు. కొన్ని విషయాల్లో విరుద్ధంగా పేర్కొన్నట్టి నిబంధనల మినహాయించి రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతం నివాసులైన బాల, బాలికలకు ఎడ్మిషన్లు గలవు. ప్రభుత్వం మరియు ఉస్మానియా యూనివర్సిటీచే అమోదాన్నిబట్టి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ బ్రాంచి ఆఫర్ గలదు.

2. విద్యాయోగ్యతలు :-

ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ స్టడీస్ బోర్డుచే నిర్వహించబడిన ఇంటర్మీయట్ పరీక్షలో ఒకే పర్యాయంలో అన్ని సబ్జెక్టు ప్యాసయి ముఖ్యమైన సబ్జెక్టులు గణితములు (కాంపోజిట్) ఫిజికల్ సైన్సులో 50% మార్కులకు తక్కువ లేకుండా పోందిన అభ్యర్థులకు మాత్రమే ప్రవేశం లభిస్తుంది. షెడ్యూల్డుకులాలు, జాతుల విషయంలో యీ పరిమితి 40% తగ్గించబడింది.

3. వయః పరిమితులు :-

ఎడ్మిషన్‌కు వయః పరిమితులు లేవు.

4. ఎన్నిక అభ్యర్థుల జాబితాను ప్రచురించేలోపు వెనుకబడ్డ తరగతుల రిజర్వేషన్ విషయంలో ప్రభుత్వం జారీ చేసే అట్టి ఉత్తర్వులనుబట్టి అభ్యర్థుల ఎన్నిక వుంటుంది

5. దరఖాస్తు ఫారాలు ప్రిన్సిపాల్, నాగార్జునసాగర్ ఇంజనీరింగ్ కాలేజి సైఫాబాద్, హైదరాబాద్ నుండి ఫారానికి రు. 1/- ప్రిన్సిపాల్ పేర క్రాస్‌చేసిన పోస్టల్ ఆర్డరుద్వారాకాని లేదా గవర్నమెంట్ ఎకౌంటు పద్దుకు XXII ఎడ్యుకేషన్ - ఇ. టెక్నికల్ ఎడ్యుకేషన్ - (ఎ) ఫీజులు, ఇతర రసీదులు - గవర్నమెంట్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్స్‌కు చెల్లించిన చలాన్ చూపి పొందవచ్చును. క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు 15-10-71 తేదీకి పూర్వం తేదీ వేసి వుండకూడదు. దరఖాస్తు ఫారానికి పంపే ప్రతి రిక్విజేషన్ వెంట 28 సె. మీ × 10 సె. మీ స్వంత అడ్రసు కవరు దానికి 0-65 పైసలు పోస్టేజి స్టాంపులు అంటించి జతపరుచవలెను.

ఏవైన ఇతర వివరాలకు ప్రిన్సిపాల్ నాగార్జునసాగర్ ఇంజనీరింగ్ కాలేజి సైఫాబాద్: హైదరాబాద్‌వారిని సంప్రదించవచ్చును. అన్ని విధముల పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు: ప్రిన్సిపాల్, నాగార్జున సాగర్ ఇంజనీరింగ్ కాలేజి, సైఫాబాద్; హైదరాబాద్‌కు 6-11-71 తేదీలోపు అందజేయ వలెను.

హైదర్‌గూడ,
హైదరాబాద్

సాంకేతిక విద్యాధికారి
ఆంధ్రప్రదేశ్: హైదరాబాద్

D.I.P.R-626

సైనికాపనరాలకై శకటాల సరఫరా

రాష్ట్రప్రభుత్వాలు, ప్రయివేటు యజమానులు సంసిద్ధత

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (యు. ఎన్. ఐ)

సరిహద్దులలో సైనిక సమీకరణకు తగినట్టుగా సన్నద్ధం కావడానికై భారత సైన్యానికి తమ మోటార్ శకటాలను కోరిన వెంటనే అందచేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయివేటు యజమానులు అత్యంత ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు.

రక్షణ మంత్రి జగజీవన్‌రామ్ గత వారం ఈ సందర్భంగా రాష్ట్రాల గవర్నర్లకు ముఖ్యమంత్రులకు టెలిగ్రామ్‌ద్వారా మోటార్ శకటాల అవసరం కలుగవచ్చని తెలియచేశారు. ఆ టెలిగ్రామ్ అందిన ఇరవైనాలుగు గంటలలోగా సైన్యానికి అవసరం కలిగిన వెంటనే మోటార్ శకటాలను అందచేయగలమని తెలియచేశారు. ఎన్ని శకటాలను రాష్ట్రాలు అందచేయగలవో కేంద్రానికి తెలిపారు కూడా. ఈ మధ్య రక్షణ మంత్రి పంజాబ్ పర్యటించినప్పుడు పలువురు ప్రయివేటు ట్రక్ యజమానులు కూడా సైనిక అవసరాలకై తమ మోటార్ శకటాలను కోరిన వెంటనే అందచేయగలమని స్పష్టం చేశారు.

పశ్చిమ బెంగాల్ సరిహద్దులలో పాక్ సేనల కాల్పుల తీవ్రత

కలకత్తా, అక్టోబర్ 20 (యు.ఎన్.ఐ)

గత మూడు రోజులనుండి పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లో పాకిస్తాన్ సైనికులు కాల్పులు తీవ్రతరం చేశారని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

కాల్పులు జరుపుతూ సైనికులను సరిహద్దువెంట అధిక సంఖ్యలో మోహరింపజేస్తున్నట్టు ఈ ప్రతినిధి తెలియజేశారు.

బంగ్లాదేశ్ సంఘటనలు ప్రారంభమైన ప్పటినుండి సరిహద్దు ప్రాంతంలో 85మంది సివిలియన్లను పాకిస్తాన్ సైనికులు కాల్చివేసినట్టు ఆయన చెప్పారు.

సరిహద్దు ప్రాంతంలో ఉష్ణోగ్రతదృష్ట్యా శరణార్థులు శిబిరాలలో అవాంఛనీయ శక్తులు ప్రవేశించకుండా రాష్ట్రప్రభుత్వం తగుచర్యలు తీసుకున్నదని ఆయన చెప్పారు.

ధర్మతేజ జామీను దరఖాస్తు సుప్రీం కోర్టులో నిష్ఠూరత

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 పి.టి.ఐ)

జయంతిషిప్పింగ్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు శ్రీ జయంతి ధర్మతేజ జామీను కోసం పెట్టుకున్న దరఖాస్తును సుప్రీం కోర్టు నేడు త్రోసివుచ్చినది.

ప్రస్తుతానికి జామీను ఇవ్వడానికి నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు చెప్పినతీర్పుపై అప్పీలు చేసుకోవడానికి ప్రత్యేకానుతికై పెట్టుకున్న దరఖాస్తును కూడా సుప్రీం కోర్టు కొట్టివేసినది

భారత, పాక్ సరిహద్దు పరిస్థితి పట్ల ఉఠాంట్ ఆందోళన

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 20 (పి. టి. ఐ)

భారత, పాకిస్తాన్ సరిహద్దులలో నానాటికీ వర్షిస్తిత విషమించడం పట్ల ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉఠాంట్ తీవ్రమైన ఆందోళన ప్రకటించారు.

భారత, పాక్ సరిహద్దులలో పరిస్థితిని ఆయన గమనిస్తున్నారని ఉఠాంట్ ప్రతినిధి చెప్పారు.

ఉద్రిక్తతల సడలింపునకు ఉఠాంట్ ఏమైన చర్య గైకొన సంకల్పించారా అనే విషయాన్ని గురించి ఆ ప్రతినిధి సూచన ప్రాయంగా కూడా ఏమీ చెప్పలేదు

ముఖ్యమంత్రికి చౌక దుకాణాలవారి వినతి

హైదరాబాద్, అక్టోబర్ 20

జంటనగరాలలోని చౌకదుకాణాల యజమానుల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. నాగభూషణం, ప్రధాన కార్యదర్శి శ్రీ రోషన్‌లాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును కలుసుకుని జంటనగరాలలో ప్రజలకు బియ్యం తగినన్ని దొరకడం లేదని, అందుచేత చౌకదుకాణాల సంఖ్యను పెంచాలని కోరుతూ ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు. ఇదివరకుఉన్నచౌకదుకాణాలన్నిటి ద్వారా బియ్యం సరఫరా చేయాలని వారు సూచించారు. ముఖ్యమంత్రి ఈ విషయంపై పరిశీలన జరపడానికి అంగీకరించారు.

బోనస్‌చట్టం పనితీరు పరిశీలనకు కమిటీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (యు ఎన్.ఐ)

బోనస్‌చట్టంపనిచేస్తున్న విధానాన్ని పరిశీలించడానికి ప్రభుత్వం త్వరలోనే ఒక త్రైపాక్షిక కమిటీని నియమిస్తుంది

కనీసబోనస్‌ను 4 శాతం నుండి 8 పాయింట్ 33 శాతానికి పెంచాలన్న కార్మికుల కోర్కెను పురస్కరించుకుని కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ ఈ నిర్ణయం తీసుకున్నది

ఆరునెలలలోగా నివేదికను సమర్పించాలని కమిటీని కోరడమైనది

కరీంనగర్ జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ సిబ్బంది సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, అక్టోబర్ 20

కరీంనగర్ జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ సిబ్బంది సంఘం వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ క్రిందివారు కార్యవర్గానికి ఎన్నికైనారు.

అధ్యక్షుడు: శ్రీ బి. రమువతిరావు, ఉపాధ్యక్షులు: శ్రీ కె. మాధవశర్మ, శ్రీ మహమ్మద్‌గౌస్, ప్రధానకార్యదర్శి: శ్రీ సి.హెచ్. శంకర్‌రావు, సంయుక్త కార్యదర్శి: శ్రీ వి. మాధవరెడ్డి, కోశాధికారి: శ్రీ ఎ. నర్సింగరావు.

గౌరవ డైరెక్టర్: శ్రీ ముకుందలాల్ మిశ్రా (న్యాయవాది), డైరెక్టర్లు: శ్రీయుతులు ఆర్. రాజేశం, ఎమ్. వాసుదేవరావు జె. భాస్కరరావు, ఎమ్. జనార్దన్‌శర్మ, జి. సదాశివరావు, ఎ. భూమ్‌రెడ్డి, ఎమ్.ఎ. ఫెయిజ్, మహమ్మద్‌బషీరుద్దీన్.

భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం కృషి

కేంద్రమంత్రి ప్రశంసలు

హైదరాబాద్, అక్టోబర్ 20

ప్రప్రథమంగా ఈ సంవత్సరం రామచంద్రాపురంలోని భారత భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం లాభాలను సాధించబోతున్నదనే విషయం చాలా సంతోషదాయకమైన విషయమని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ మొయినుల్ హక్ చౌదరి అన్నారు. ఆయన ఈవేళ రామచంద్రాపురంలోని ఈ కర్మాగారాన్ని సందర్శించారు

ఈ కర్మాగారంలోని కార్మికులనూ, తదితర ఉద్యోగులనూ అభినందిస్తూ, శ్రీ చౌదరి కర్మాగారంలోని పనివారూ, కర్మాగారం దేశంలోని భాగాలేననీ, అందరూ ఇంకా ఎక్కువ ప్రగతి సాధించడానికి కృషిచేయాలనీ ఉద్బోధించారు.

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మంత్రి శ్రీ జి. చొక్కారావు కేంద్ర మంత్రితోపాటు ఈ కర్మాగారాన్ని సందర్శించారు. ఈ కర్మాగారంలోనివివిధవిభాగాలను జనరల్ మేనేజరు శ్రీ కరియప్ప, చైర్మన్ శ్రీ సి. ఎన్. మూర్తి, శ్రీ చౌదరికి, శ్రీ చొక్కారావుకూ చూపించారు.

హిందీ ప్రచారసభ పరీక్షా ఫలితాలు 24వ తేదీకి వాయిదా

హైదరాబాద్, అక్టోబర్ 20

హిందీప్రచారసభ, హైదరాబాద్ నిర్వహించిన హిందీ విశారద, భూషణ్, విద్వాన్ పరీక్షా ఫలితాలు కొన్ని అనివార్య పరిస్థితులవల్ల నేటినుండి వరుసగా ప్రకటింపరుగు లేదనీ, విశారద, భూషణ్, విద్వాన్ ఫలితాలను ఈనెల 24వ తేదీ నుండి 26వ తేదీవరకు వరుసగా ప్రకటిస్తారనీ, రిజిస్ట్రార్ శ్రీ వి. మాధవరావు ప్రకటించారు.

భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం కృషి

కేంద్రమంత్రి ప్రశంసలు

హైదరాబాద్, అక్టోబర్ 20

ప్రప్రథమంగా ఈ సంవత్సరం రామచంద్రాపురంలోని భారత భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం లాభాలను సాధించబోతున్నదనే విషయం చాలా సంతోషదాయకమైన విషయమని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ మొయినుల్ హక్ చౌదరి అన్నారు. ఆయన ఈవేళ రామచంద్రాపురంలోని ఈ కర్మాగారాన్ని సందర్శించారు

ఈ కర్మాగారంలోని కార్మికులనూ, తదితర ఉద్యోగులనూ అభినందిస్తూ, శ్రీ చౌదరి కర్మాగారంలోని పనివారూ, కర్మాగారం దేశంలోని భాగాలేననీ, అందరూ ఇంకా ఎక్కువ ప్రగతి సాధించడానికి కృషిచేయాలనీ ఉద్బోధించారు.

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మంత్రి శ్రీ జి. చొక్కారావు కేంద్ర మంత్రితోపాటు ఈ కర్మాగారాన్ని సందర్శించారు. ఈ కర్మాగారంలోనివివిధవిభాగాలను జనరల్ మేనేజరు శ్రీ కరియప్ప, చైర్మన్ శ్రీ సి. ఎన్. మూర్తి, శ్రీ చౌదరికి, శ్రీ చొక్కారావుకూ చూపించారు.

దీపావళినాడు కుడ గూడెంలో అగ్నిప్రమాదం

రాజకోట్, అక్టోబర్ 20

సురేంద్రనగర్ జిల్లాలోని కుడ గ్రామంలో గత సోమవారంనాడు దీపావళి పండుగ సందర్భంగా వెలిగించిన దీపాల వల్ల అగ్నిప్రమాదం ఏర్పడి ఒక కుటుంబంలోని ఏడుగురు వ్యక్తులు మరణించారు.

ఈ ప్రమాదం జరిగిన సమయంలో ఆ కుటుంబంలోని వ్యక్తులు దీపావళి పండుగ ఉత్సాహవంతంగా జరుపుకున్న తర్వాత తమ పూరి ఇంటిలో పడుకొని గాఢనిద్ర పోతున్నారు

స్వర్ణోత్సవంలో "అప్‌కి ఫర్మాయిష్"

మీ అభిమాన పాత్రులైన

కిశోర్‌కుమార్ నైట్

లాల్‌బహదూర్ స్టేడియం

హైదరాబాద్

24-10-71తేదీ ఆదివారం రాత్రి 7-30కు

కడుపుబ్బ నవ్వించి నవ్వించే అనుపమానమైన గొప్ప వినోదం మైమరపించు పాటలు, శ్రావ్యమైన సంగీతం, గొప్ప హాస్యం

టికెట్లు దొరికే ప్రదేశాలు :

లాల్‌బహదూర్ స్టేడియం - హైదరాబాద్
ద్వారకాహోటల్ (ఖైరతాబాద్) - " "
రాయల్ హోటల్ (నాంపల్లి) - " "
ఉషాటిఫిలో (బడీచావిడి) - " "
ప్రిన్స్ స్టోర్స్ (అబిడ్స్) - " "
రాయల్‌సైకిల్ (సికింద్రాబాద్) - " "
కథియవార్ స్టోర్స్ (సికింద్రాబాద్)

రేట్లు : 5 — 10 — 25 —

గమనిక :- రు: 25/ం టికెట్లు కలిగి వున్నవారు మాత్రమే టికెట్ అమ్మకం కౌంటర్ల నుండి లభించే ఫారాలలో తమ ఫర్మాయిష్‌లను పంపవచ్చును.

కరీర్ ఇన్‌స్టిట్యూట్ అండ్ రెజిలింగ్ ఎసోసియేషన్ సహాయార్థం

23 10 71 శనివారం

ఉదయం 10-00 గంటలకు

లిబర్టీరోడ్‌లో హిమాయత్‌నగర్ పోస్టాఫీసువద్ద

అతిపెద్ద వేలం

కొత్తగా కట్టిన ఆర్.సి.సి. షాపులు
నెం: 8-6- 142/ఎ
8-6-142బి/ఎ 1, నెలకు
రు. 285/- కిరాయ వచ్చును.

ఎస్టేట్ సేల్స్ బ్యూరో రెజిస్టర్డ్ (రిజిస్టర్డ్)
న్యూ హ్యారడైజ్ లాడ్జి లోపల
మోజంజాహీ మార్కెట్
హైదరాబాద్: ఫోన్ 61691

(Khan & Sons)

వందాయత్ సమితి కార్యాలయం

దేవరకొండ, జిల్లా నల్గొండ

రూరల్ కమ్యూనిటీ వర్క్‌షాపు దిగువ తెల్పిన మిషనరీ అమ్మకానికి సీల్డ్ టెండర్లు కోరుచున్నారు. టెండర్లు 30-10-71 తేదీ మధ్యాహ్నం 3-00 గంటల వరకు తీసుకోబడును. టెండర్లు ఆమోదించి రొక్కం చెల్లింపుపైన సరఫరా చేయబడును. అభిలాషగలవారు ఆరోజు పని రోజులో ఎప్పుడైన మిషనరీని తనిఖీ చేసుకోవచ్చును

(1) పోర్టబుల్ ఎలక్ట్రిక్ [illegible] మిషన్ వొల్స్ [illegible] 1.2" (1).
(2) డ్రిల్లింగ్ బిట్స్, హైస్పీడ్ స్టీయిల్ షంక్ 1/16" నుండి 1/2" 8. సెట్- 1. సెట్.
(3) మోటారైజ్డ్ బ్లోవర్ 1.2 హెచ్.పి. 3 ఫేస్ (1).
(4) ఆర్క్ వెల్డింగ్ ట్రాన్స్ ఫార్మర్ పూర్తి (1) సెట్
(5) డబుల్ ఎండెడ్ బెంగ్‌స్ట్రైబర్ రోహర్ బ్రాండ్ (1).

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్
వందాయత్ సమితి,
దేవరకొండ.

సినిమా నటుడు

6 నెలల పాటు చెంచోళ్ళు

ఫీజు : రు. 600/-

వివరాలతో - ఫొటోలతో వ్యక్తిగతంగా సంప్రదించండి

చిత్రకళా నిలయం,

బాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ ఎదురు,
బాదర్‌ఘాట్, హైదరాబాద్ - 24.

(GEMINI)

2వ పారిశ్రామిక ప్రదర్శనం

పెరేడ్ గ్రౌండ్స్: సికింద్రాబాద్

1971 నవంబరు 14 నుండి డిసెంబరు 26 వరకు

పారిశ్రామికవేత్తలు, వర్తకులు పాల్గొనుటకు సదవకాశం. స్టాల్స్ కు దరఖాస్తులు తీసుకొనే ఆఖరు తేది: 1-11-71

ప్రాస్పెక్టస్‌లకు సంప్రదించండి :

ముఖరం జాహీరోడ్ : గోదావరీ ఆగ్యాదర్శి
హైదరాబాద్ ఎగ్జిబిషన్ సొసైటీ



మీ పొలం నుంచి మంచి ఫలితాన్ని పొందండి

కిర్లోస్కర్ పంపుసెట్ దానికి దోహదం చేస్తుంది

కర్లోస్కర్ మోటార్లు పంపుసెట్లు

అధికార విక్రయదారులు:

అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కం.

4 5 రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్ ఫోన్: 74779

(A.V.)

కోపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లై సొసైటీ లిమిటెడ్ : సిరిసిల్లా

చిన్న టెండరు నోటీసు నెం: 1/71-72

దిగువ తెల్పిన పనికి ఎదురుగా పేర్కొన్న తేదీన మధ్యాహ్నం 3 గంటలవరకు కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకా కోపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయి సొసైటీ లిమిటెడ్ జనరల్ మేనేజరుగారిచే రిజిస్టరయిన కంట్రాక్టర్లు మరియు రాష్ట్ర కంపెనీలనుండి సీల్డు టెండర్లు కోరుచున్నారు. టెండర్లు అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు తెరుస్తారు టెండరుదార్ల ఆమోదిత ప్రతినిధులు హాజరుకావచ్చును.

వరుస సంఖ్య	పనిపేరు	కంట్రాక్టు పద్ధతి	ధరావతు పైకం	ఎగ్రిమెంట్ బాండ్ వ్రాసి యిచ్చేటప్పుడు చెల్లింపవలసిన సెక్యూరిటీ డిపాజిట్	పూర్తిచేయవలసిన గడువు	సేల్స్‌టాక్స్‌తో సహా టెండర్ డాక్యుమెంట్ల సెట్ ఖరీదు	టెండర్లు తీసుకొనే తేదీ సమయము	టెండర్ డాక్యుమెంట్ల అమ్మే తేదీ
1.	(ఎ) 5,000 ఆర్. సి సి. స్తంభాలు (7.32 మీటర్లు) 24'-0" పొడవు వాటిని తయారుచేయుట. (బి) 8,000 ఆర్. సి. సి. స్తంభాలు (8.23 మీటర్లు) 27'-0" పొడవు వాటిని తయారు చేయుట.	కె-2	రు: 4,400/-	మిగతా 7 1/2% బిల్లుల నుండి వసూలు చేయబడును.	8 నెలలు	15-45	30-11-71	25-11-71

ప్లానతో టెండర్ డాక్యుమెంట్లు, స్పెసిఫికేషన్ నెం; సి ఇ ఎస్ ఎస్ 1/71-72 దిగువ తెల్పినవారి కార్యాలయంనుండి పైన పేర్కొన్న ప్రకారం పనిరోజుల్లో పొందవచ్చును

నోటు :- 1 టెండరు డాక్యుమెంట్ల ఖరీదు, సొసైటి కార్యాలయంలో రొక్కంగాని లేదా సిరిసిల్లా కోపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయి సొసైటి లిమిటెడ్ జనరల్ మేనేజరు పేర చెల్లించునట్లుగా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, సిరిసిల్లా బ్రాంచిపైన క్రాస్‌చేసిన డిమాండ్ డ్రాఫ్టుద్వారా చెల్లించవచ్చును

2. ఎట్టి పరిస్థితిలోను టెండరు డాక్యుమెంట్ల ఖరీదు తిరిగి చెల్లించరు

3. పోస్టల్ ఆలస్యంతోనూ ఏవిధమైన ఆలస్యములకు సొసైటీవారు బాధ్యులుకారు

(అబ్దుల్ కరీంఖాన్)
జాయింట్ రిజిస్ట్రార్ జనరల్ మేనేజర్
కోపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయి సొసైటి లిమిటెడ్
సిరిసిల్లా

స్టేషన్ సిరిసిల్లా
తేదీ: 11-10-71





వరికి వచ్చే అన్ని చీడలను తక్కువ ఖర్చుతో బాగా నివారించడానికి వాడండి.

ఫాలిడాల్



వరి పంట అగ్గి తెగులు వలన నాశనం కాకుండా వాడండి.

హినోసాన్

తెల్లతంకి తెగులు ఇతర అన్ని చీడల నివారణకు స్ప్రేయర్‌తో లేక మిస్టు బ్లోయర్‌తో చల్లండి.

లెబేసిడ్

ఎప్పుడూ ఫాలిడాల్, హినోసాన్, లెబేసిడ్‌లను వాటి ప్రతి ప్యాక్‌తో వున్న కరపత్రాన్ని బాగా చదివి అందులో చెప్పిన ప్రకారం వాడండి.

వరికివచ్చే అన్ని చీడలు తెగుళ్ల నివారణకు మీరు బాగా నమ్మదగిన ఫాలిడాల్, హినోసాన్, లెబేసిడ్ మందులను స్ప్రే చేయండి.

నిగ్రహం చూపించాలనే అమెరికా సూచనకు ఇండియా [illegible]

వాషింగ్టన్, అక్టోబర్ 20 (ఎ.పి)

పాకిస్తాన్ సరిహద్దులలో సేనల కేంద్రీకరణకు సంబంధించి నిగ్రహం ప్రదర్శించవలసినదని అమెరికా చేసిన సూచనను భారత ప్రభుత్వం నిరాకరించినది.

నిగ్రహం ప్రదర్శించాలని ఆ విధంగా కోరడంవల్ల భారతదేశంతోకల సత్సంబంధాలకు భంగం కలిగించుకున్నట్టవుతుందని ఇక్కడి భారత రాయబార కార్యాలయ ప్రతినిధి నిన్న అన్నారు.

భారత ప్రభుత్వం సరిహద్దు నిగ్రహం ప్రదర్శిస్తూ వచ్చిన విషయాన్ని కొంతవరకైనా గ్రహించాలి, భారత సరిహద్దులలో జరిగిన ఘటనలు ఒకవేళ తమ సరిహద్దులలోనే జరిగి, 90 లక్షల మంది శరణార్థులు తమదేశంలోనే ప్రవేశించి ఉంటే అమెరికా ఏమిచేసి ఉండేదని భారతరాయబార కార్యాలయ ప్రతినిధి ప్రశ్నించారు.

సరిహద్దులలో సైనిక సంచలనాలకీదారి తీసి, ఇంకా తీవ్రమవుతున్న ఉద్రిక్తతల సడలింపునకు కృషి జేయవలసినదని భారత, పాకిస్తాన్‌లకు అమెరికా విజ్ఞప్తి చేసినదని విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపారు.

అమెరికా సూచనను ఇక్కడ తాము ఖండించినదానికంటె మరింత తీవ్ర స్థాయిలోనే న్యూఢిల్లీలో ఖండించారని భారత ప్రతినిధి తెలిపారు.

భారత, పాకిస్తాన్ సరిహద్దులలో ప్రమాద భరితమైన పరిస్థితే నెలకొన్నదనీ, ఆ పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నామని అమెరికన్ అధికారులు తెలిపారు.

సరిహద్దులలో ఉద్రిక్తత నెలకొన్నమాట వాస్తవమేనని, రెండు దేశాలలో ఏదైనా యుద్ధం కోరుకుంటున్నదంటే తాము నమ్మలేమని పాకిస్తానీ ధౌత్యోద్యోగులు అన్నారు.

కసబా ప్రాంతం తరిగి ముక్తివాహిని కైవసం

అగర్తల, అక్టోబరు 20 (పి.టి.ఐ.)

కొమిల్లా జిల్లాలోని కసబా ప్రాంతాన్ని ముక్తివాహిని తిరిగి స్వాధీనంచేసుకున్నది.

పాకిస్తాన్ సైనికులతో తీవ్ర పోరాటం అనంతరం బంగ్లాదేశ్ ముక్తివాహిని కసబాను స్వాధీనపరచుకున్నట్టు ఇక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

మహదేవపూర్ సమితి రైతులకు తక్కావీ [illegible]

(ఆంధ్రభూమి ప్రతినిధి)

కరీంనగర్, అక్టోబర్ 20

మహదేవపూర్ పంచాయతీ సమితి సిబ్బంది సమావేశం ఇటీవల బ్లాక్ అభివృద్ధి అధికారి శ్రీ మహబూబ్‌అలీ అధ్యక్షతన జరిగింది. విస్తరణాధికారులు, గ్రామసేవక, సేవికలు సమావేశంలో పాల్గొన్నారు.

ఐదు యకరాల భూమికంటే ఎక్కువ లేని వ్యవసాయదారులకు తక్కావీరుణాలు ఇవ్వడానికిగాను వారిపద్దనుండి దరఖాస్తులు సేకరించవలసిందిగా గ్రామ సేవకులను బ్లాక్ అభివృద్ధి అధికారి కోరారు.

గ్రామసేవకులను వారి ప్రాంతాలలో ఉన్న మంచినీటి సమస్యలను తెలియపరచవలసిందిగా శ్రీ మహబూబ్‌అలీ కోరారు.

అనంతరం సమితి రుణాలు, గ్రామపంచాయతీ పన్నులు మొదలైన విషయాలు చర్చించారు.

"పార్టీలో గ్రూపులు ప్రజాస్వామ్యంలో సర్వసాధారణం"

ప్రధాని శ్రీమతి గాంధీ వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (యు.ఎన్.ఐ)

అధికారకాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీకి ఇటీవల జరిగిన ఎన్నికలలో యంగ్‌టర్క్ నాయకుడు చంద్రశేఖర్ గెలువడం తమకు ఏ విధంగాను ఓటమి వంటిదికాదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నిన్న పేర్కొన్నారు.

పత్రికావిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తమ వ్యక్తిత్వానికి ఏదైనా ఓటమి సంభవించడం అనేది జరుగుతే అది తాము చేసేపనులవల్లనే కాని పరొరరి చర్యలవల్ల కలుగబోదని ప్రధాని అన్నారు.

చంద్రశేఖర్ విజయం స్వేచ్ఛగా నిష్పాక్షికంగా ఎన్నికలు జరిగాయని అసమానికి నిదర్శనమని ఆయన విజయాన్ని తాము ఆహ్వానించామని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

చంద్రశేఖర్ అధికార అభ్యర్థి కాంతిలాల్ మియాను ఓడించి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీకి ఎన్నికయినారు.

శ్రీమతి ఇందిరాగాంధీ తన పార్టీ అనుయాయుల నడవడిని కలిసికట్టుగా తీసుకొని పోజాలడంలేదని అనడానికి చంద్రశేఖర్ విజయం నిదర్శనమని కొందరు కాంగ్రెస్ వాదులు వ్యాఖ్యానించారు.

పార్టీలో గ్రూపుతత్వానికి సంబంధించిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ ఏ దేశంలోనైనా ఏ పార్టీలోనైనా గ్రూపు విద్వేషాలు వ్యక్తిగత ఆకాంక్షలు ఉంటాయని ప్రజాస్వామ్యపు రాజకీయ జీవితంలో ఇవి భాగమని ఆమె అన్నారు. గ్రూపులవల్ల అధికార కాంగ్రెస్ బలహీనం కాబోదని ప్రధాని అభిప్రాయపడినారు

ఎన్నికల సమయంలో పార్టీ సంఘటితంగా పనిచేయగలదని పార్టీవాదులు విభేదాలను విస్మరించి పనిచేయగలరని అంతా ఎన్నికల కోసమేకాక పార్టీ కార్యక్రమాలను అమలుపరచడానికికూడా కృషి చేస్తారని తాము ఆశిస్తున్నామని ప్రధాని తెలిపారు.

సమితినుండి తైవాన్ బహిష్కరణ సూచనకు పాక్, శ్రీలంక మద్దతు

చైనా సభ్యత్వ సమస్యపై జనరల్ అసెంబ్లీలో చర్చ కొనసాగింపు

ఐక్యరాజ్యసమితి, అక్టోబర్ 20 (ఎ.పి, యు.పి.ఐ)

చైనా ప్రజలకు అటు పెకింగ్ ఇటు తైవాన్ రెండూ ప్రాతినిధ్యం వహిస్తున్నాయనే అమెరికా సూత్రాన్ని పాకిస్తాన్ ప్రతినిధి ఆగాషాహి నిన్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో నిరాకరించారు.

ప్రపంచ సంస్థలో చైనాకు ప్రాతినిధ్యం కల్పించవలసినదని ఆయన విజ్ఞప్తిచేశారు.

చైనా ప్రజలకు పెకింగ్ ప్రభుత్వమే ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు గుర్తించాలనీ, సమితిలో ఆ ప్రతినిధినే చైనాప్రతినిధిగా పరిగణించాలనీ చైనా సభ్యత్వ సమస్యపై నిన్నటి రెండవ రోజు చర్చలో పాల్గొంటూ ఆగాషాహి అన్నారు. చైనా సభ్యత్వానికి సంబంధించి ఆల్బేనియాతోపాటు పాకిస్తాన్ కూడా కలసి ఒక తీర్మానం ప్రతిపాదించినది.ఆ తీర్మానంప్రకారం చైనాకుసభ్యత్వం కల్పిస్తే తైవాన్‌ను బహిష్కరించవలసి ఉంటుంది. అయితే తైవాన్‌ను బహిష్కరించడమంటే సమితినుండి ఒక సభ్యత్వ దేశాన్ని బహిష్కరిస్తున్నట్టు కాదనీ, కేవలం చైనాకు ప్రాతినిధ్యం వహించని ఒక వర్గాన్ని మాత్రమే బహిష్కరిస్తున్నట్టు పరిగణించాలనీ ఆయన అన్నారు.

చైనా తరఫున రెండు ప్రభుత్వాలకు ప్రాతినిధ్యం కల్పించడమంటే చైనా ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించినట్టేనని, అంతేకాక సమితి సభ్యత్వదేశాల విశ్వజనకు ప్రాముఖ్యమిచ్చే ఆనవాయితీని సృష్టించినట్టుకూడా కాగలదనీ ఆయన అన్నారు.

సమితిలో తైవాన్‌కు సభ్యత్వమున్నంతకాలం తాము ప్రవేశించేదిలేదని పెకింగ్ స్పష్టంచేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో ఉదహరించారు.

అమెరికా యాత్రం ప్రకారం భద్రతా మండలిలో పెకింగ్‌కు, జనరల్‌అసెంబ్లీలో పెకింగ్, తైవాన్ రెండిటికీ సభ్యత్వం కల్పిస్తే దానికి పెకింగ్ అంగీకరించక చివరకు భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వ దేశాలుగా నాలుగే ఉండిపోతాయి. అది సరియైన పరిష్కారమార్గం కాదు ఇప్పటికంటె దానివల్ల పరిస్థితి అస్థవ్యస్థం కాగలదని ఆగాషాహి అన్నారు.

ఆ తీర్మాన ప్రతిపాదకులలో ఒకరైన శ్రీలంక ప్రతినిధి కూడా తైవాన్ బహిష్కరణ సూచనను బలపరిచారు.

తైవాన్‌ను బహిష్కరించాలనే సూచన కనుక మూడింట రెండువంతుల మెజారిటి వస్తేనే నెగ్గినట్టుగా పరిగణించాలనే తీర్మానానికి, జనరల్‌అసెంబ్లీలో తైవాన్, చైనాలు, భద్రతామండలిలో చైనా ఉండేట్టుగా చూసే తీర్మానానికి వోటు చేయవలసినదని జపాన్ ప్రతినిధివర్గ నాయకుడు కోరారు.

ముల్కీ నిబంధనలపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చర్చలు

హైదరాబాదు. అక్టోబరు 20

తెలంగాణా ప్రాంతంలో ముల్కీ నిబంధనల అమలునుగురించి ముఖ్యమంత్రి శ్రీ వి.వి. నరసింహారావు నిన్న మంత్రులతోను, సీనియర్ అధికారులతోను సంప్రదించారు

ఐదుగురున్యాయమూర్తుల హైకోర్టు ఫుల్ బెంచి విచారణకు నేడు వచ్చిన విషయాలను అధికారులు తమకు తెలియజేసినట్టు ముఖ్యమంత్రి ఆ తర్వాత విలేకరులకు చెప్పారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డి రెవిన్యూమంత్రి శ్రీకె.అచ్యుతరెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీజె.చొక్కారావు నీటిపారుదల మంత్రి శ్రీ శీలం సిద్దారెడ్డి మార్కెటింగుశాఖామంత్రి శ్రీమాధవరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీవి.కె.రావు అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఏ. ఖాదర్, న్యాయశాఖ కార్యదర్శి శ్రీజె.వీరాస్వామి ఈసమావేశానికి హాజరైనారు.

ఆదిలాబాదులో సైన్సు ప్రదర్శన

ఆదిలాబాద్, అక్టోబర్ 20

ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఇటీవల ఏర్పాటు చేసిన సైన్సు ప్రదర్శనానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జి. నరసింహారెడ్డి ప్రారంభోత్సవం చేసారు జిల్లాలోని 17 సెకండరీ పాఠశాలలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి. మహిళలు, బాలికల ప్రవేశానికి ప్రత్యేకరోజు ఏర్పాటు చేసారు.

జిల్లా కలెక్టర్ శ్రీ జియాఉద్దీన్ ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏ.మధుసూదన్‌రావ్ బహుమతులు పంచి పెట్టారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి అళాలతదాస్ వందన సమర్పణ చేసారు.

మనదేశమె కయ్యానికి కాలు దువ్వుతున్నదట

యాహ్యాఖాన్ ఆరోపణ

పారిస్, అక్టోబర్ 20 (ఎ. ఎఫ్. పి)

భారత - పాకిస్తాన్‌లమధ్య విభేదాలను యుద్ధంద్వారాకాక, చర్చలద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్‌చెప్పారని "లెమాండ్" పత్రిక ప్రకటించింది.

"లెమాండ్" పత్రికా విలేకరి కరాచీలో యాహ్యాఖాన్‌ను ఇంటర్‌వ్యూ చేశారు. భారత - పాకిస్తాన్‌లమధ్య యుద్ధం సంభవించినట్టయితే ఇరు దేశాలలోని ప్రజలు బాధలు ఎక్కువ కావడమేతప్ప, శరణార్థుల సమస్య పరిష్కారం కాదని యాహ్యాఖాన్ అన్నారు.

భారతదేశం పాకిస్తాన్‌ను విచ్ఛిన్నిస్తున్నదని ఆయన ఆరోపించి "యా ముప్పు" గురించి సోవియట్ అధ్యక్షుడు పోడ్గోర్నీతో యిటీవల ఇరాన్ సందర్శించినప్పుడు చర్చలు జరిపినట్టు యాహ్యాఖాన్ ధృవపరిచారు.

తనకన్న పదింతలు పెద్దదేశమూ, ఐదు రెట్లు ఎక్కువ సైనిక పాటవంకల దేశంపై పాకిస్తాన్ ఎలా దాడిచేస్తుందని సోవియట్ అధ్యక్షుడిని ప్రశ్నించానని యాహ్యాఖాన్ తెలిపారు.

"భారత-పాకిస్తాన్ వివాదంపై ఎవరితోనైనా, ఎక్కడైనా ఎప్పుడైనా" చర్చలు జరపడానికి సిద్ధమేనని యాహ్యాఖాన్ చెప్పారు. అయితే యీ చర్చలు భారత-పాకిస్తాన్ వివాదం గురించిన అన్ని విషయాలపై జరగాలని ఆయన నొక్కి చెప్పారు. కాని భారతదేశం, ప్రధాన సమస్యలపై గట్టి వాదనకు ఆధారాలు లేనందున ఇతర సమస్యలగురించి మాత్రమే చర్చించాలని కోరుతున్నదని అన్నారు.

మధ్యవర్తిత్వానికి ఎవరిని నియమించినా తనకు సమ్మతమేనని కూడా యాహ్యాఖాన్ అన్నారు.

పాకిస్తాన్ ఆంతరంగిక వ్యవహారాలలో భారతదేశం జోక్యాన్ని సహించబోమని ప్రస్తుత సంక్షోభ పరిస్థితి ఏవిధంగా పరిణమిస్తుందో భారతదేశం వైఖరిపై ఆధారపడి ఉంటుందని ఆయన చెప్పారు.

ఎనిమిది డివిజన్ల భారతసైన్యం తూర్పు బెంగాల్ చుట్టూ కేంద్రీకృతమై ఉందని పాక్ అధ్యక్షుడు ఆరోపించారు.

కార్మిక నాయకుని నిరాహారదీక్ష

హైదరాబాద్ అక్టోబర్ 20

బాలానగర్‌లోని హిందూస్థాన్ లింగ్ స్ట్రిన్స్ మేనేజిమెంట్ సస్పెండ్ చేసిన 35 మంది కార్మికులను వెంటనే తిరిగి పనిలోకి తీసుకొనవలసినదిగా కోరుతూ నగర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ (ఎ.ఐ.టి.యు.సి.) కార్యదర్శి శ్రీ వి. నాగేశ్వరరావు నిన్న ఉదయం నుండి నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఆకాశవాణి

శుక్రవారం 22-10-71

హైదరాబాద్-ఎ

405.4 M (740 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 ఆంగ్లములో వార్తలు 6 40 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సూక్తిముక్తావళి 6-45 వి. ఆర్. ధనంగాత్రం 7-02 ఆంగ్లములో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము 7-40 విరాపు సంగీతం 7-45 సంకీర్తనం 8-00 హిందీలో వార్తలు 8-10 ఆంగ్లములో వార్తలు8-20 యు.కృష్ణమూర్తి: వయొలిన్ 9-00వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

ప్రసారము 2

మ॥ 11-45 ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే) 12-05 చిత్రసీమ 12-20 హిందీ పాఠం 12-30 తెలుగులో వార్తలు 12-40 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-10 యు. కృష్ణమూర్తి: వయొలిన్ 1.30 తరుణి మండలి: స్త్రీలకార్యక్రమం 1-59 వాతావరణ సూచన 2-00 ఆంగ్లములో వార్తలు 2-10 ఉన్నత పాఠశాలలకు 2-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5-30 విజయవాడ వలె 5-55 ప్రసార విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-25 వ్యవసాయ దారులకు వార్తా ప్రసారం 6-30 గ్రామ సీమలు 7-00 అనగ అనగ: కథానిక (పిల్లలకు) 7-05 తెలుగులోవార్తలు 7-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-45 చిత్రసీమ 8-00 నడుస్తున్న చరిత్ర 8-15 వి. ఆర్. ధనంగాత్రం 8-45 హిందీలో వార్తలు (కడప మాత్రము) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 బాల భారతి (విజయవాడ నుండి రిలే) 9-30 విజయవాడ వలె 10-30 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

217.4 M (1380 kHz-

ఉ॥ 6-30 వందేమాతరం 6.40 ఈశ్వరఅల్లా తేరేనాం 7-00 హిందీలో వార్తలు 7-02 విరాపు సంగీతం 7-05 రేడియో కళాశాల 7-30 నేటికార్యక్రమము 7-35 కర్ణాటక సంగీతం 7-50 ముఖాముఖి 8-00 కర్ణాటక సంగీతం 8-15 విరాపు సంగీతం 8-20 చిత్రసీమ 8-35 ఫిల్మిగానే 8-50 ఉర్దూలో వార్తలు 9-00 ఎల్. రాయన్న: క్లారినెట్ 9-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

2-00 ఎల్. రాయన్న: క్లారినెట్ 2-10 హిందీలో వార్తలు 2-20 ఫిల్మిగానే 2-30 బహినోస్ లేలియే 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5 30 సుగం సంగీత్ 5 45 ఫిల్మిగానే 6-05 హిందీలో వార్తలు 6-40 ప్రశ్నావళి (తెలుగు); క్విజ్ కార్యక్రమము 7-00 హిందీలో వార్తలు 7-02 నేటి కార్యక్రమము 7-05 లలిత సంగీతం 7-20 చిత్రసీమ 7-50 ఘంటావళం: సమకాలీన సమస్యపై యువతరంఅభిప్రాయాలు 8-00 హిందీలో వార్తలు 8-02 విరాపు సంగీతం 8-05 మరాఠీ కార్యక్రమము 8-35 సుగం సంగీత్ 8-45 హిందీలో వార్తలు 9-00 ఫిల్మిగానే 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-30 జనగణమన, ప్రసార సమాప్తి.

'నేషనల్ హెరాల్' పత్రికలో లాకౌట్

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (పి.టి.ఐ)

బోనస్ సమస్యపై కార్మికులు ఆందోళన జరుపుతున్న దృష్ట్యా ఇక్కడి నేషనల్ హెరాల్డ్ పత్రిక యాజమాన్య వర్గం లాకౌట్ ప్రకటించినది.

కార్మికులు బైటాయింపు సమ్మెకూ, పనివేగం తగ్గింపునకూ తలపడినందున లాకౌట్ ప్రకటించవలసి వచ్చినదని పేర్కొంటూ ఈనెల 18వ తేదీన కార్యాలయంవద్ద యాజమాన్యవర్గం ఒక నోటీసు అంటించినది.

పెట్రోలియం శుద్ధిచేసే సౌకర్యాలలో త్వరలో స్వయం సమృద్ధి సాధన

న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (యు.ఎన్.ఐ)

పెట్రోలియం శుద్ధిరంగంలో మనదేశం అనతికాలంలోనే స్వయం సమృద్ధిని సాధిస్తుందని పెట్రోలియం రసాయనాల శాఖ మంత్రి శ్రీ వి. సి. సేఠి నిన్న ఇక్కడ అన్నారు. అయితే ఎప్పుడైనా అవసరమైతే శుద్ధి అయిన పెట్రోలియం పదార్థాలను దిగుమతి చేసుకొనవలసి రావచ్చునని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వమూ, బర్మా ఆయిల్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యానగల ఆయిల్ ఇండియాకు సంబంధించిన మూడు కోట్ల రూపాయల మేరగల డిబెంచర్లను తగ్గించడానికై తీసిన లాటరీ సందర్భంగా మాట్లాడుతూ ఆయన పై విషయాన్ని తెలిపారు.

KALPANA THEATRE DELUXE

నేడేచూడండి ఉ॥ 11-30 గం.

అస్తులూ-అంతస్తులు

తా: కృష్ణ, వాణిశ్రీ, విజయలలిత, పద్మనాభం, ఎస్. వరలక్ష్మి, రేలంగి

సుధ

నేడే చూడండి

ఉదయం 11 30 ఆట

అగ్నివీరుడు

ఎన్.టి. రామారావు, రాజశ్రీ, రామకృష్ణ జయలలిత, త్యాగరాజు, మీనాకుమారి బాలకృష్ణ

Prabhat

నేడే చూడండి

ఉదయం 11-30 ఆట

గుణసుందరి కథ

శివరావు, శ్రీరంజని

రహత్

ప్రతిరోజు ఉదయం 10 30 గం

కలసిఉంటే కలగుసుఖం

తా॥ ఎన్.టి. రామారావు, సావిత్రి, గిరిజ హరనాథ్, ఎస్. వి. రంగారావు, రేలంగి సూర్యకాంతం

శ్రీలకు ప్రత్యేక తరగతి 60 పై.

సుదర్శన్

ఎయిర్‌హాల్ట్-హైదరాబాద్

నేడేచూడండి ఉ॥ 11-30 గం

బ్లాక్ క్రిలాడీలు

తా: ఎన్. వి. రంగారావు, హరనాథ్, పద్మనాభం, విజయలలిత

రేపటి నుండి: గుడిగంటలు

బాలాజి-ముషీరాబాదు

నేడేచూడండి ఉ॥ 11.00 గం.

భూకైలాస్

తా: ఎన్.టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు జమున, టి. కనకదేవి ఎన్ వి. రంగారావు

అప్సర-లాల్‌దర్వాజ

నేడే చూడండి

ఉదయం 11.30 గం.

అల్లావుద్దీన్ అద్భుతదీపం

తా॥ ఎ. నాగేశ్వరరావు, అంజలి ఎన్.వి. రంగారావు, రేలంగి

నేడే చూడండి!! నేడే చూడండి!!

రోజూ 3 ఆటలు-: 2-30, 6-00, 9 30.

ఈ [illegible] దృశ్యములు రంగులో [illegible] నబడినవి.

పద్మనాభం సమర్పించు

రేఖా & మురళీ ప్రొడక్షన్స్

జాతకరత్న

మిడతంభొట్లు

దర్శకత్వం: పద్మనాభం

నిర్మాత: బి.పురుషోత్తం

సంగీతం: కోదండపాణి

రచన: అప్పలాచార్య



శాంతి హైదరాబాద్ | అప్సర లాల్‌దర్వాజ, హైదరాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్

రాజరాజేశ్వరి-వరంగల్ | శ్రీనివాస్-ఖమ్మం

—శ్రీ పద్మా పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

ఆటలు: 2-30 6-00 9-00

రక్తసంబంధానికి, కర్తవ్యనిర్వహణకూ మధ్య జరిగిన భావఘర్షణలో సతమతమై - కర్తవ్యనిర్వహణే సరైన పంథాగా నిరూపించిన ఒక పోలీస్ ఆఫీసర్ నిరుపమాన సమరగాథ ....

మోడరన్ థియేటర్స్ సమర్పణం

నేనూ మనిషినే!

దర్శకత్వం: జి.విఠల్.శేషగిరిరావు

వెంకటేశ ఎయిర్‌కండిషన్డ్-హైదరాబాదు | రీగల్ బైరతాబాదు | చిత్రాణి సికింద్రాబాదు

లక్ష్మి-వరంగల్ | ప్రభాత్-ఖమ్మంటౌన్

నేడే చూడండి నేడే చూడండి

కృష్ణకుమారి సమర్పించు కె. ఎస్. పిక్చర్స్:

ప్రతికిడోరి

(ఈస్ట్‌మన్‌కలర్)

రోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30

కల్పన-కవాడిగూడ | మనోహర్-సికింద్రాబాద్

జమరుద్-హైదరాబాద్ | షాహ్-హైదరాబాద్ | సుచి-కాలిబండ

సంగమ్-బీదర్ | ఎవర్‌గ్రీన్ ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్సు రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి



విజయలక్ష్మి అమీర్‌పేట్ | రామా జడ్‌చర్ల | మొహియుద్దీన్ టాకీసు గంగావతి

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9 30

9వ సంయుక్త వారం

బసంత్-హైదరాబాద్ | అంజలి-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-30, 9-30 | రోజూ 3ఆటలు: 2-15, 6-15, 9-30

దుర్గ వరంగల్ | అశోక్ నిజామాబాద్ | నటరాజ్ మహబూబ్‌నగర్ | వెంకటలక్ష్మి ఖమ్మం

అక్టోబర్ 22వ తేదీ శుక్రవారం రోజు విడుదల

పౌరాణిక చిత్రాలలో ఒక మైలురాయివంటి చిత్రం

తులసీ ఫిల్మ్స్: "తుల్‌సీ వివాహ్"

(ఈస్ట్‌మన్‌కలర్)

నిర్మాత: అంబాలాల్‌పాటిల్ శాంతిలాల్‌షా | సంగీతం: సి రామచంద్ర

దర్శకత్వం: చందశాంత్

దారాసింగ్, జయశ్రీ, బాబురాజ, రంభా, గీతాంజలి, బి ఎమ్. వ్యాస్ అభిభట్టాచార్య, జయశ్రీ, టి. అజాద్, అనితాగుహ

అక్టోబర్ 22 నుండి 24 వరకు

రోజూ 4 ఆటలు మ: 12-30 3.00, 6-15 9-30

దిల్సాద్-హైదరాబాద్ | ప్రకాష్-మంగల్‌హాట్

కృష్ణ-గుల్బర్గా

రాజశ్రీ పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ రిలీజ్

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietor of The Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher K. R. Nandagopal, L.M.E.E. Editor Gora Sastry.